జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 28 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 298 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## మద్యం స్కాంలో జగన్ వేలకోట్లు దాచుకున్నారు

- మద్యం స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ సక్రమమే
- ఏపీలో అనేక ప్రాంతాల్లో డెన్‌లు ఏర్పాటుచేసి వేలకోట్లు జగన్ అండ్ కో దాచుకున్నారు
- ఢిల్లీ లిక్కర్ స్కామ్ రూ.200 కోట్లు అయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అండ్ కో చేసిన లిక్కర్ స్కాం రూ.3500 కోట్లు
- మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన వ్యాఖ్యలు

**తూర్పుగోదావరిజిల్లా**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో మద్యం పేరుతో సామాన్య ప్రజలను దోచుకున్నారని ఆరోపించారు. ఆదివారం చాగల్లు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు గ్రామసభలో మంత్రి పయ్యావుల కేశవ్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి మంత్రి పయ్యావుల కేశవ్ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన - మిగతా3లో

# ఏపీలో.. పెట్టుబడులు పెట్టండి

- గృహ నిర్మాణంపై సింగపూర్ సంస్థ ఆసక్తి
- సీఎం చంద్రబాబు తొలిరోజు సింగపూర్ పర్యటనలో బిజీబిజీ
- ఏపీలో హౌసింగ్ ఫర్ ఆల్ ప్రాజెక్టులో భాగం కావాలి
- ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం
- రాష్ట్రంలో మొత్తం 20 పోర్టులు, 15 ఎయిర్ పోర్టులు అందుబాటులోకి వస్తున్నాయి



**అమరావతి**

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్టు గ్లోబల్ అర్బన్ ఇన్ఫ్రా కంపెనీ సుర్బానా జురాంగ్ స్పష్టం చేసింది. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆ సంస్థ ప్రతినిధి చెర్‌ఎక్లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో గృహ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు ముందుకు రావాలని సీఎం సుర్బానా సంస్థను ఆహ్వానించారు. ఏపీలో హౌసింగ్ ఫర్ ఆల్ ప్రాజెక్టులో భాగం కావాలని సీఎం సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించామని ముఖ్యమంత్రి ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 20 పోర్టులు, 15 ఎయిర్ పోర్టులు అందుబాటులోకి వస్తున్నాయని.. లాజిస్టిక్ హబ్ గా ఏపీ తయారవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాంతాలను ఇండస్ట్రియల్ టౌన్ షిప్‌లుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఆలోచనలను వారి ముందుంచారు. మలేషియాకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవర్సెండై కార్పొరేషన్ భెర్హాద్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తాన్‌శ్రీ ఏ. కె. నాథన్ ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అంశంపై ఇరువురి మధ్యా చర్చ జరిగింది. ఈ ఫ్యాబ్రికేషన్ - మిగతా3లో




## మాకు అంతా ఇక మంచే... మాతోశ్రీకి రాజ్ రాకపై ఉద్ధవ్

- ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి రాజ్ ఠాక్రే రావడం ఇదే మొదటిసారి.
- చాలాకాలం తర్వాత తాము కలుకున్నాం
- ఇద్దరూ ఎక్కడైతే పెరిగి పెద్దవాళ్లమయ్యామో అక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది



## దేశంలోనే పేద రైతు..

- వార్షిక ఆదాయం రూ.3గా ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ
- ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్
- ఈ ఇన్‌కమ్ సర్టిఫికెట్‌పై విమర్శలు రావడంతో సంబంధిత అధికారులు స్పందించారు
- 'క్లరికల్ ఎర్రర్' వల్ల ఇలా జరిగిందని వివరణ



## ఆగస్టు 23 నాటికి సలహాలు, సూచనలు పంపండి

- ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే
- మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ కీలక వ్యాఖ్యలు
- భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని
- ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయి
- అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణం

## వైతరణి ఉగ్రరూపం : వరద బెడద

- ఉప్పొంగుతున్న నదులు
- రాష్ట్రానికి వరద బెడద
- విస్తారంగా కురుస్తున్న వర్షాలు
- అంతకంతకూ పెరుగుతున్న నీటిమట్టం
- అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం



## వెలుగు చూస్తున్న టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల అక్రమాలు

- సంచలనంగా టెస్ట్ తెలుగు రాష్ట్రాల్లో ట్యూబ్ బేబీ కేంద్రాల నిర్వాకం
- సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రం అక్రమాలపై ఇప్పటికే పోలీసులు కొరడా
- తాజాగా ఇండియన్ స్పర్మ్ టెక్‌పై గోపాలపురం పోలీసుల దాడులు



## మన వాణిని బలంగా వినిపిద్దాం... ప్రజలను చైతన్యపరుద్దాం

- ఆగస్టు నెలాఖరికల్లా గ్రామస్థాయిలో పార్టీ కమిటీల నిర్మాణం పూర్తిచేయాలి
- మండల స్థాయి నాయకులు క్రియాశీలకంగా పనిచేయాలి
- మనమంతా సమిష్టిగా, సమన్వయంతో పనిచేసి వైఎస్సార్సీపీని బలోపేతం చేద్దాం'
- బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల స్థాయిలో కూడా గ్రాండ్ సక్సెస్
- వారి ఫేక్ న్యూస్‌ను బలంగా తిప్పికొడదాం
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి.



**తాడేపల్లి**

బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమానికి జిల్లా, నియోజవర్గ, మండల స్థాయి నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. ఇక ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో కూడా సక్సెస్ చేద్దామని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈరోజు(ఆదివారం, జూలై 27) వైఎస్సార్‌సీపీ నగర, మున్సిపల్ క్లస్టర్, మండల పార్టీ అధ్యక్షులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు సజ్జల,. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ' ఆగస్టు నెలాఖరికల్లా గ్రామస్థాయిలో పార్టీ కమిటీల నిర్మాణం పూర్తిచేయాలి. మండల స్థాయి నాయకులు క్రియాశీలకంగా పనిచేయాలి. మనమంతా సమిష్టిగా, సమన్వయంతో పనిచేసి వైఎస్సార్సీపీని బలోపేతం చేద్దాం' అని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. బాబు ష్యూరిటీ మోసం - మిగతా3లో

# తెలుగువారిని ప్రపంచ పటంలో నిలిపిన వ్యక్తి సిబిఎన్

- ఎన్ఆర్ఐలే ఏపీ బ్రాండ్ అంబాసిడర్లు
- 20లక్షల ఉద్యోగాలు మా నినాదం... మా విధానం
- 5ఏళ్లలో జరిగిన నష్టం వడ్డీతో సహా తీసుకొస్తాం
- సింగపూర్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్




**అమరావతి**

అయిదేళ్ల వైఎస్సార్ సిపి పాలనలో ఎపి ఎంతలా నాశనమైందో మీకు తెలుసు, పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో మీరంతా చూస్తున్నారు. చంద్రబాబు పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి. మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఎపిఎన్ఆర్ టి ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా - మిగతా3లో

# ఆగస్టు 23 నాటికి సలహాలు, సూచనలు పంపండి

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే సందర్భంగా ప్రజలు సలహాలు, సూచనలు పంపాలని పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను వాడుకోవాలన్నారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని మోదీ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ 124వ మన్‌కీ బాత్ కార్యక్రమం నేడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ.. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం



స్పేస్ సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు.

భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు. ముంబైలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగునుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు.

# వైతరణి ఉగ్రరూపం : వరద బెడద

**ఒడిశా, భువనేశ్వర్:** రాష్ట్రంలో వరదలతో నదులు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల ప్రమాద సంకేతం దాటి తీర ప్రాంతాల్లో కట్టలను బలహీనపరుస్తున్నాయి. నదీతీర ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నారు. ప్రాణహాని జరగకుండా సమగ్ర యంత్రాంగం చురుకుగా పని చేస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ పేర్కొంది. ప్రధానంగా సువర్ణ రేఖ, వైతరణి, జలకా నదుల్లో వరద ఉద్ధృతి విపరీతంగా కొనసాగుతోంది. ఈ నదుల్లో నీటిమట్టం పలు తీర ప్రాంతాల్లో గరిష్ట పరిమితికి మించి ఉంది. వైతరణి నది ఆనందపూర్, అఖుపొదా, జలకా నది మథాని తీరం, సువర్ణ రేఖ నది జంసోలా ఘాట్, రాజ్‌ఘాట్ తీర ప్రాంతాల్లో గరిష్ట పరిమితిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల అంచనా.



**ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధం**

రాష్ట్రంలో వరద ముంపు పరిస్థితి తలెత్తే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితి నివారణ కోసం ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధమైంది. నదుల్లో వరద పరిస్థితిని నియంత్రించడానికి ప్రభుత్వం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి కార్యాచరణ ఖరారు చేసింది. అల్ప పీడనం కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో వివిధ నదుల నీటి మట్టం గణనీయంగా పెరుగుతోంది. నదుల్లో నీటిమట్టం పెరుగుతున్నందున వరద ముంపు పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్ పాఢి శనివారం విలేకరులకు తెలియజేశారు. అవసరమైతే లోతట్టు వరద తాకిడి ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బాలాసోర్ జిల్లాలో 4 మండలాలు మళ్లీ ప్రభావితం అవుతాయని భావిస్తున్నారు. వాటిలో బలియాపాల్, భోగొరాయ్, బొస్తా, జలేశ్వర్ ఉన్నాయి.

**నిరంతర నిఘా**

ఉప్పొంగుతున్న నదీతీర ప్రాంతాల్లో పరిస్థితులపై అనుబంధ యంత్రాంగం నిరంతర నిఘా పెడుతోంది. రాష్ట్ర వరద విభాగం రాత్రింబవళ్లు చురుకుగా పని చేస్తుందని చంద్రశేఖర్ పాఢి తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లకు అప్రమత్తం చేశారు. జాజ్‌పూర్, భద్రక్ %-% బాలసోర్ జిల్లా కలెక్టర్లు నదీతీర ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, క్షేత్రస్థాయిలో అనుబంధ సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. సువర్ణరేఖ, బుధా'లంగ్, మహానది, బ్రాహ్మణి, వైతరణి వ్యవస్థ నుంచి చీఫ్ ఇంజినీర్లు, బేసిన్ మేనేజర్లు జిల్లా యంత్రాంగంతో సమన్వయ కార్యాచరణను పర్యవేక్షిస్తున్నారు. భువనేశ్వర్ నుంచి ఇద్దరు ఇంజినీర్ ఇన్ చీఫ్‌లను ప్రభావిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఉన్నతాధికారులు సువర్ణరేఖ బేసిన్, వైతరణి బేసిన్ పరిధిలో వారు క్షేత్రస్థాయిలో వరద నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారు. ఈ రెండు నదుల్లో నీటి మట్టాలు ప్రమాద స్థాయిని దాటిన తర్వాత ఈ అధికారులను తరలించారు.

**వైతరణి ఉగ్రరూపం**

భద్రక్ జిల్లా అఖుపొడా తీరంలో వైతరణి ఉగ్రరూపం దాల్చుతోంది. ఈ మేరకు కలెక్టర్ వరద హెచ్చరికను జారీ చేశారు. చాంద్‌బాలి, ధామ్‌నగర్‌లు తీవ్రంగా, భొండారి, పొఖొరి ప్రాంతాలు పాక్షికంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. నదీతీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మయూర్‌భంజ్ జిల్లాలో రాసగోవింద్‌పూర్, మోర్దా, షులియాపడా, చిత్రాడ్ మొదలైన ప్రాంతాల్లో ఎగువ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జలకా నది నీటిమట్టం పెరుగుతోంది. ఇటీవల ఈ ప్రాంతం వరదలకు గురై వందలాది హెక్టార్లలోని వరి పొలాలు నాశనమయ్యాయి. ఈ పరిస్థితి దిగజారకుంటే బొస్తా మండలంలో 8 పంచాయతీలు, సదర్ మండలంలో 2 పంచాయతీలు ప్రభావితం అవుతాయని భయపడుతున్నారు. వివిధ ప్రదేశాల్లో కరకట్టలు బలహీనంగా ఉండడంతో నదీతీర ప్రాంత ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారు.

## మన్సాదేవీ ఆలయంలో తొక్కిసలాట..

# ఫేక్ వార్త ప్రచారమే కారణం!

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. హరిద్వార్ మన్సాదేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదం కారణంగా ఆరుగురు భక్తులు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వివరాల ప్రకారం.. హరిద్వార్‌లోని మన్సాదేవి ఆలయం వద్ద ఆదివారం ఉదయం అపశ్రుతి చోటు చేసుకుంది. శ్రావణమాసం, ఆదివారం కావడంతో ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. జులై 23వ తేదీన మాస శివరాత్రి జలాభిషేకం తర్వాత, లక్షలాది మంది కన్వర్ యాత్రికులు, సామాన్య ప్రజలు ఇప్పటికే హరిద్వార్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో భక్తులు భారీ సంఖ్యలో అక్కడి చేరుకోవడంతో.. ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. తొక్కిసలాట ఘటనపై డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ (డీఎం) మయూర్ దీక్షిత్ మాట్లాడుతూ "విద్యుత్ తీగ తెగిపోయిందనే పుకారును ఎవరో వ్యాప్తి చేశారని ఫోటోలు, వీడియోల ద్వారా తెలిసింది. గాయపడిన వారు, మృతులు విద్యుత్ షాక్‌కు గురైనట్టు ఎలాంటి ఆధారాలు లేవు. ఈ పుకారును ఎవరు వ్యాప్తి చేశారనే దానిపై దర్యాప్తు చేస్తాం. మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించాం. సీసీటీవీ కెమెరాలు, ఇతర మార్గాలను పరిశీలిస్తాం. ఈ ఘటనలో ఆరుగురు



మరణించారు" అని తెలిపారు. మరోవైపు.. తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ప్రగాఢ సానుభూతి తెలిపారు. "హరిద్వార్‌లోని మానసాదేవి ఆలయ మార్గంలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. స్థానిక పోలీసులు, ఇతర సహాయక బృందాలు సంఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టాయి. స్థానిక యంత్రాంగంతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నాను. భక్తుల భద్రత కోసం మాతృదేవతను ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఇక, శివాలిక్ కొండలపై 500 అడుగుల ఎత్తులో ఉన్న మానసాదేవి ఆలయం, హరిద్వార్‌లోని పంచ తీర్థాలలో ఒకటి. ఇది పాముల దేవత మా మానసా దేవి ఆలయం, పురాతన సిద్ధపీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది.

## గుజరాత్‌లో భారీ వర్షాలు.. ఇళ్లలోకి వరదనీరు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు గుజరాత్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. అహ్మదాబాద్ పటాన్‌లోని సిద్‌పూర్ పట్టణాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వరదలు పోటెత్తాయి. వరద చేరడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. దాంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మరోవైపు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరదలు, ఈదురుగాలుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు, టెలీకమ్యూనికేషన్‌కు అంతరాయం ఏర్పడింది.



## మాకు అంతా ఇక మంచే...

## మాతోశ్రీకి రాజ్ రాకపై ఉద్ధవ్

**ముంబై:** మాతోశ్రీ నివాసానికి తన సోదరుడు రాజ్ ఠాక్రే వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం చాలా ఆనందంగా ఉందని శివసేన సుప్రీం ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు. తమ సోదరులిద్దరికీ భవిష్యత్తు బాగుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉద్ధవ్ 65వ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసమైన మాతోశ్రీకి రాజ్ ఠాక్రే ఆదివారంనాడు వచ్చారు. ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి రాజ్ ఠాక్రే రావడం ఇదే



మొదటిసారి. సోదరుల ఇద్దరూ ఎంతో ఆత్మీయంగా పలకరించుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించారు. అనంతరం మీడియాతో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత తాము కలుకున్నామని, ఇద్దరూ ఎక్కడైతే పెరిగి పెద్దవాళ్లమయ్యామో అక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఇక మంచి భవిష్యత్తు ఉంటుందని తాము అశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉద్ధవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం సోదరులిద్దరూ దివంగత బాల్‌ఠాక్రే చిత్తరువు బ్యాక్‌గ్రౌండ్‌లో ఫోటోలు దిగారు. ఆ ఫోటను రాజ్ ఆ తర్వాత సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'నా పెద్ద సోదరుడు, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు బాల్ ఠాక్రే నివాసమైన మాతోశ్రీకి వెళ్లాను' అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

**దగ్గరవుతున్న రాజ్, ఉద్ధవ్**

అవిభక్త శివసేనను 2006లో రాజ్‌థాకరే విడిచిపెట్టారు. ఆ తర్వాత ఎంఎన్ఎస్ పార్టీని స్థాపించారు. అయితే, ఇటీవల కాలంలో తమ మధ్య దూరాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు సోదరులిరువురూ చేస్తున్నారు. రాష్ట్ర స్కూళ్లలో మూడో భాషగా హిందీని ప్రవేశపెట్టే నిర్ణయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వెనక్కి తీసుకుంది. ఇందుకోసం మొదట్నించీ గట్టి పట్టుతో ఉన్న ఠాక్రే సోదరులు ఈ సందర్భంగా నిర్వహించిన విక్టరీ ర్యాలీలో పాల్గొన్నారు. 'కలిసి ఉండేందుకే ఇద్దరూ కలిసాం' అని ఉద్ధవ్ ప్రకటించడం సోదరులిద్దరూ తిరిగి కలవనున్నారనే బలమైన సంకేతాలను ఇచ్చింది.


## దేశంలోనే పేద రైతు..



**భోపాల్:** ఒక రైతు వార్షిక ఆదాయం కేవలం రూ.3. ఈ మేరకు ఇన్‌కమ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు. అధికారులు జారీ చేసిన ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అతడ్ని దేశంలోనే పేద రైతుగా నెటిజన్లు అభివర్ణించారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. సత్నా జిల్లా కోఠి తహసీల్ పరిధిలోని నయాగావ్ గ్రామానికి చెందిన 45 ఏళ్ల రాంస్వరూప్ రైతు. ఆదాయ ధృవీకరణ పత్రం కోసం అతడు దరఖాస్తు చేశాడు. జూలై 22న తహసీల్దార్ సౌరభ్ ద్వివేది సంతకంతో ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ అయ్యింది. రైతు రామ్‌స్వరూప్ వార్షిక ఆదాయాన్ని రూ.3గా ఇందులో పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ ప్రకారం రాంస్వరూప్ నెలకు 25 పైసలు సంపాదిస్తున్నట్లు తెలుస్తున్నది. కాగా, ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మండిపడింది. 'మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పాలనలో, భారతదేశంలో అత్యంత పేద వ్యక్తిని మేం కనుగొన్నాం. వార్షిక ఆదాయం కేవలం రూ.3, ఇది షాకింగ్ కాదా? ప్రజలను పేదలుగా మార్చే లక్ష్యం? ఎందుకంటే ఇప్పుడు కుర్చీ కూడా కమీషన్ తింటున్నది' అని ఆరోపించింది. మరోవైపు ఈ ఇన్‌కమ్ సర్టిఫికెట్‌పై విమర్శలు రావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. 'క్లరికల్ ఎర్రర్' వల్ల ఇలా జరిగిందని వివరణ ఇచ్చారు. కొత్త ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జూలై 25న జారీ చేశారు. రాంస్వరూప్ వార్షిక ఆదాయం రూ.30,000గా అందులో పేర్కొన్నారు. అంటే ఆ రైతు నెల సంపాదన రూ.2,500కు పెరిగింది.

## మోదీతో ఏం జరిగిందో ఆయనే చెప్పాలి..

## ధన్‌ఖడ్ రాజీనామాపై ఖర్గే



**బెంగళూరు:** ఆరోగ్య కారణాలతో ఉప రాష్ట్రపతి పదవికి జూలై 21న జగ్‌దీప్ ధన్‌ఖఢ్ రాజీనామా చేసినప్పటికీ ఆయన రాజీనామాకు కారణాలపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కూ మధ్య అంశమని అన్నారు. అసలైన కారణం ఏమిటనే దానిపై తనకు సమాచారం లేదని చెప్పారు. రైతులకు అనుకూలంగా మాట్లాడినందుకే ధన్‌ఖడ్ బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే స్పందిస్తూ, ఆ విషయాలు తనకు తెలియవని, ఆయన ఎప్పుడూ ప్రభుత్వం పక్షానే ఉండేవారని, అసలు ఏమి జరిగిందనేది ఆయనే చెప్పాలని అన్నారు. రాజ్యసభ చైర్మన్‌గా జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన హయాంలో ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, కీలక అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలకు తరచు అనుమతి నిరాకరించేవారని ఖర్గే వ్యాఖ్యానించారు. రైతులు, పేదలు, అంతర్జాతీయ అంశాలు, విదేశాంగ విధానం వంటి పలు అంశాలపై ఏరోజూ రాజ్యసభ చైర్మన్‌గా ఆయన తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. దళిత మహిళలు, దళితులు, అట్టడుగు వర్గాలపై అకృత్యాలు, హిందూ-ముస్లిం ఘర్షణల ఘటనలు వంటి అంశాలపై నోటీసులు ఇచ్చి ప్రస్తావించేందుకు ప్రయత్నించినప్పుడు కూడా తమకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదన్నారు. ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారనేది ఆయనకు, మోదీకి మధ్య అంశమని, ఆ కారణం ఏమిటనేది చెప్పాల్సింది కూడా ఆయనేనని అన్నారు.

# తెలుగువారిని ప్రపంచ పటంలో నిలిపిన వ్యక్తి సిబిఎన్

-మొదటిపేజీ తరువాయి

సమావేశానికి మంత్రి లోకేష్ అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎన్నారైలే మా బ్రాండ్ అంబాసిడర్లు%ొ%రాష్ట్రాభివృద్ధిలో ఎన్ఆర్ఐ లంతా భాగస్వాములు కావాలి. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. మన దేశానికి వచ్చే విదేశీ పెట్టుబడుల్లో సింగపూర్ నుంచే అధికశాతం ఉంటాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం మొత్తం %వి% 81.04 బిలియన్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వస్తే, అందులో సింగపూర్ నుంచే దాదాపు %వి%14.94 బిలియన్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తం ఎఫ్ డిఐలలో సింగపూర్ నుండి 19శాతం ఉన్నాయి. ఈ పెట్టుబడుల్లో అధికశాతం ఏపీకి వస్తే మన రాష్ట్రం మరో సింగపూర్ అవుతుంది. సింగపూర్, మలేషియా, థాయిలాండ్, వియత్నాం, ఫిలిప్పీన్స్, హాంకాంగ్, ఇండోనేషియా, జకార్తా %డ% బాలిలో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు మేమున్నాం. ఎపిఎన్ఆర్ టి ద్వారా మీ సమస్యలు పరిష్కరించడంతో పాటు మన తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి మేము పనిచేస్తున్నాం. ఇకడ ఉద్యోగులుగా ఉన్న మీలో చాలా మంది మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి యాజమానులుగా మారడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. మీరు స్టార్టప్ లు పెట్టాలన్నా, పరిశ్రమలు పెట్టాలన్నా ఈడిబి సేవలు ఉపయోగించుకోండి. మన రాష్ట్రం మీకు సాదర స్వాగతం పలుకుతోంది. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ




టిడిపి. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు. తెలుగు వారిని ప్రపంచపటంలో నిలబెట్టింది మన బ్రాండ్ సిబిఎన్. చంద్రబాబు గారు ఆరోజు ఐటీ అంటే కంప్యూటర్లు తిండి పెడతాయా అని కొందరు విమర్శలు చేసారు. చంద్రబాబు గారు ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసినప్పుడు కూడా విమర్శించారు. కానీ ఈ రోజు ఆ కంప్యూటర్లతోనే తెలుగు వాళ్ళు ప్రపంచాన్ని శాసిస్తున్నారు.

ఆది విజనరీ అంటే... అదీ సిబిఎన్ బ్రాండ్. ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల మంది తెలుగు ప్రవాస భారతీయులు ఉన్నారు. ఒక్క ఫార్ ఈస్ట్ లోనే 3 లక్షల మంది ఉన్నారు. సింగపూర్ లో జరుగుతున్న ఈ తెలుగు ప్రవాసుల సమావేశానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, ఇతర ఫార్ ఈస్ట్ దేశాల నుండి పెద్ద ఎత్తున తెలుగువారు తరలి వచ్చారు... ఆదీ మన శక్తి. అయిదేళ్లలో నష్టపోయిందం తా వడ్డీతో సహా తీసుకొస్తాం. ఇతరదేశాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఎంఎస్ఎంఇ కంపెనీలను కూడా ప్రోత్సహిస్తాం, ప్రపంచవ్యాప్తంగా 80శాతం ఉద్యోగాలు ఎంఎస్ఎస్ఈల ద్వారానే వస్తున్నాయి. టిసిఎస్ లో 35శాతం తెలుగువారు పనిచేస్తున్నారు, అందుకే ఎపికివస్తున్నామని టాటా చైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారు. శాసనసభ్యుల్లో 50శాతం మంది కొత్తవారు ఉన్నారు, మంత్రివర్గంలో 17మంది కొత్తవారు, మీరంతా సహకరిస్తే ఎపిని నెం.1గా తయారుచేస్తాం. అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు తీయిస్తాం. ఈరోజు నా జీవితంలో మర్చిపోలేని రోజు. సింగపూర్ లో ఇంతమంది తెలుగువారు రావడం ఎప్పుడూ చూడలేదు. ఇక్కడ ఉన్నవారిలో ఒక ఎనర్జీ కనపడుతోంది, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న కసి మీలో ఉంది. ఎపి ఎన్ ఆర్ టి 2.0 ప్రారంభించాం, ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలున్నా ఎపిఎన్ఆర్ టి మీకు అండగా ఉంటుందని వెల్లడించారు.

# మన వాణిని బలంగా వినిపిద్దాం... ప్రజలను చైతన్యపరుద్దాం

-మొదటిపేజీ తరువాయి

గ్యారెంటీ (రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో, చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ) కార్యక్రమం మండల స్థాయిలో కూడా గ్రాండ్ సక్సెస్ అయింది, ఇప్పుడు గ్రామాల్లోకి వెళుతున్నాం. మన నాయకుడు జగన్ తన పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలుచేసి, చక్కటి పాలన అందించారు, కానీ కూటమి ప్రభుత్వం అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్ సాగిస్తుంది. మనం ప్రజల పక్షాన నిలుచున్నాం, ప్రజల్లో వైఎస్సార్సీపీ అంటే ఒక నమ్మకం, భరోసా కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుంది, జగన్ ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ క్షేత్రస్థాయిలోకి వెళుతున్నారు.

**వారి ఫేక్ న్యూస్‌ను బలంగా తిప్పికొడదాం**

మండల స్థాయి నుంచి గ్రామస్థాయిలోకి మనం వెళుతున్నాం కాబట్టి మనం క్రియాశీలకంగా ఉండాలి. పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాలి, సోషల్ మీడియాను ఉపయోగించుకుంటూ మన వాణిని బలంగా వినిపిద్దాం. ప్రజలను చైతన్యపరుద్దాం. కూటమి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ ఫేక్‌న్యూస్ ఫ్యాక్టరీలు నడుపుతున్నారు. దానిని బలంగా తిప్పికొడదాం.
మండల స్థాయిలో పార్టీ కమిటీల నిర్మాణంలో అవసరమైతే మరింత మందిని నియమించుకునే వెసులుబాటు కల్పించాం, మండల పార్టీ అధ్యక్షులు క్రియాశీలకంగా పనిచేయాలి. నిర్ణీత కాలపరిమితిలోగా గ్రామాల్లో కూడా బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం పూర్తికావాలి. మన కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన వస్తుంది. నియోజకవర్గ సమన్వయకర్తలు సమన్వయం చేసుకుని ముందుకు వెళ్ళాలి.



మండల, గ్రామ స్థాయిలో ఉన్న సీనియర్ నాయకులను పరిశీలకులుగా నియమించుకుని గ్రామ కమిటీల నియామకం చేపట్టాలి. టాస్క్‌ఫోర్స్‌లాగా పనిచేసి పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించాలి. మండల స్థాయిలో 22 అనుబంధ విభాగాలు ఉంటాయి, ప్రతి గ్రామం, ప్రతి పంచాయతీ నుంచి మండల స్థాయి కమిటీలలో ప్రాతినిధ్యం ఉండాలి.

**ఈ కార్యక్రమం ప్రతీ గడపకూ వెళ్లాలి..**

గ్రామస్థాయిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ప్రతి గడపకూ వెళ్ళాలి. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సమన్వయం ఉంటుంది. గ్రామమంతా ప్రజల్లో చైతన్యం వచ్చేలా మన కార్యక్రమం ఉండాలి. ఆగష్టు నెలాఖరికల్లా గ్రామ కమిటీల నియామకాలు పూర్తవ్వాలని జగన్ చెప్పారు. కాబట్టి మనం దీనిపై సీరియస్‌గా దృష్టిపెడదాం. అంకితభావంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళాలి, పార్టీ నియమావళికి లోబడి పార్టీ నిర్మాణంలో కష్టపడి పనిచేసేవారిని గుర్తించి తగిన విధంగా పదవులు ఇవ్వడం జరుగుతుంది.

**బూత్ లెవల్ ఏజెంట్ల నియామకంపై కూడా దృష్టిపెట్టాలి**

ియోజకవర్గ ఇంఛార్జ్ బలోపేతం అయినప్పుడే పార్టీ బలపడుతుంది. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి తర్వాత నియోజకవర్గ స్థాయిలో వేలాదిమంది వైఎస్సార్సీపీ సైన్యం సిద్దమవుతారు. అప్పుడు ఏ చిన్న కార్యక్రమం చేపట్టినా వేలాదిమందితో మన గొంతు వినిపించినవారు మవుతాం. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఇచ్చే సమాచారం ప్రతి ఒక్కరికీ చేరాలి, సాంకేతికతపై అవగాహన ఉన్న ఉత్సాహవంతులైన యువతీ యువకులను వినియోగించుకుని మన నెట్‌వర్క్ పెంచుకుందాం. డేటా బిల్డింగ్, ప్రొఫైలింగ్ చేయగలిగితే లక్షలాదిమందికి మన సందేశం, సమాచారం క్షణాల్లో చేరుకుంటుంది. బూత్ లెవల్ ఏజెంట్ల నియామకంపై కూడా దృష్టిపెట్టాలి. పరిశీలకులు దీనిపై దృష్టిపెట్టాలి.

**మన నాయకుడు జగన్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువద్దాం**

కూటమి ప్రభుత్వ తప్పుడు కేసులకు ఎవరూ ఆందోళన చెందవద్దు, పార్టీ అండగా ఉంటుంది. అత్యంత కీలకమైన దశలో ఉన్నాం, మనం కమిటీలను పటిష్టంగా నియమించుకుంటే నియోజకవర్గంలో మన పార్టీ అంత బలపడుతుంది. మనమంతా సమిష్టిగా, సమన్వయంతో పార్టీ నిర్మాణం కోసం పనిచేసి మన నాయకుడు జగన్ , మన వైఎస్సార్సీపీని అధికారంలోకి తీసుకువద్దాం' అని సజ్జల స్పష్టం చేశారు.

# లిక్కర్ స్కాం...రంగంలోకి ఈడీ

**నెల్లూరు :** సిట్ దర్యాప్తు నడుస్తూనే ఉంది. ఇప్పటివరకు 12 మంది అరెస్ట్ అయ్యారు. ఏకంగా ఓ ఎంపీ జైలుకెళ్లారు. కనిపించకుండా పోయిన ఆ తొమ్మిది మందిని రప్పించే స్కెచ్ వేస్తున్నారు. నెక్ట్ ఓ పెద్ద నేత వంతు రావడం పక్కా అంటున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో ఈడీ ఎంటర్ అయింది. దీంతో ఏపీ లిక్కర్ కేసు మరింత పీక్ లెవల్‌కు చేరుకుంది. ముడుపుల వ్యవహారంపై కూపీ లాగేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగడంతో..వేడి రాజుకుంటోంది. ఏపీ లిక్కర్ కేసు ఇంకా స్ట్రాంగ్ కానుందా.? ఏపీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరుగుతోంది. వేల కోట్ల ముడుపులు, విదేశీ లింకులు, హవాలా లావాదేవీలంటూ ఆరోపణలున్న ఈ కేసులో ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. మరోవైపు కొందరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది సిట్. విదేశాలకు వెళ్లిపోయిన వారిని రప్పించేందుకు అవసరమైతే ఇంటర్‌పోల్ హెల్ప్ తీసుకునే ప్లాన్ చేస్తోందట సిట్. కేసులో కీలకమైన 12 మంది అరెస్టు అయ్యారు. 9 మంది కీలక నిందితులు విదేశాలకు వెళ్లిపోయారు.లిక్కర్ స్కామ్‌లో కీ రోల్ ప్లే చేశారని అలిగేషన్స్ ఫేస్ చేస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అయి రాజమండ్రి జైల్లో ఉన్నారు. ఆయన అరెస్ట్ అయినప్పటి నుంచే బిగ్‌బాస్‌గా చెప్తున్న వ్యక్తి చుట్టూ కూడా ఉచ్చు బిగుస్తోందన్న ప్రచారం మొదలైంది. ఇంకో నెల రోజుల్లోనే అసలు సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతను ఈ కేసులో రౌండప్ చేస్తారని ఇన్ సైడ్ టాక్. సరిగ్గా ఇదే టైమ్‌లో ఈ కేసులో ఈడీ ఎంటర్ అయింది. శర్వాణీ ఆల్కో బ్రూ కంపెనీ డైరెక్టర్ చంద్రారెడ్డిని విచారణకు పిలిచింది.వైసీపీ హయాంలో భారీగా లిక్కర్ ఆర్డర్లు పొందిన కంపెనీల్లో శర్వాణీ సంస్థ ఒకటి అంటున్నారు. ఈ వివరాలను సిట్ చార్జిషీటులో ప్రస్తావించిందట. శర్వాణీ కంపెనీ డైరెక్టర్ చంద్రారెడ్డికి ఎంపీ మిథున్ రెడ్డితో సహా పలువురు వైసీపీ నేతలతో సంబంధాలున్నాయంటున్నారు. సిట్ పలుసార్లు ఆయనకు నోటీసులు ఇచ్చినా విచారణకు రాలేదు. ఇప్పుడు..అదే చంద్రారెడ్డికి ఈడీ నుంచి పిలుపు వచ్చింది. అయితే ఈ స్టేజ్‌లో లిక్కర్ వ్యవహారంలో ఈడీ ఎంటర్ అవడం అతిపెద్ద డెవలప్‌మెంట్‌గా చెప్పొచ్చు.ఇన్నాళ్లూ సిట్ దర్యాప్తు సాగుతుండగా, ఈడీ ఎందుకు జోక్యం చేసుకోలేదని టీడీపీ ప్రశ్నిస్తూ వచ్చింది. బీజేపీ వైసీపీ పెద్దలను కాపాడుతోందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే పీఎంఎల్ ఏ కింద ఇప్పుడు ఈడీ దర్యాప్తు స్టార్ట్ చేయడంతో ఈ అనుమానాలకు తెరపడినట్లయింది. శర్వాణి డిస్టిలరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి నోటీసులు జారీతో లిక్కర్ వ్యవహారంలో మనీ లాండరింగ్‌పై ఈడీ ఫోకస్ పెట్టింది.ఇప్పటికే లిక్కర్ కేసు ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. మిథున్‌రెడ్డి అరెస్ట్‌తో వైసీపీలో ఆందోళన ఇంకా ఎక్కువందన్న టాక్ వినిపిస్తోంది. త్వరలోనే ఈ కేసుపై సిట్ పూర్తిస్థాయి చార్జిషీట్ దాఖలు చేయనున్న నేపథ్యంలో.. ఈ స్టేజ్‌లో ఈడీ ఎంటర్ అయిందంటే ఈ కేసు మరింత జఠిలంగా మారే అవకాశం కనిపిస్తోంది. సిట్ అలిగేషన్స్ నుంచి తప్పించుకుని బెయిల్ తెచ్చుకున్నా..ఈడీ కేసులు మాత్రం నిందితులకు తలనొప్పిగా మారడం పక్కా. మనీలాం డరింగ్ అంటూ ఈడీ కేసు పెడితే నిందితులు మరింత ఇరకాటంలో పడిపోయినట్లే. బెయిల్ దొరకడం కూడా అంత ఈజీ కాదు.ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఏం జరిగిందో.. నిందితులు బెయిల్ కోసం ఎంత కష్టపడాల్సి వచ్చిందో తెలియనిది కాదు. అయితే అసలు సూత్రధారి అరెస్ట్ ఒక్కటే బాకీ ఉందంటూ ప్రచారం జరుగుతున్న వేళ ఈడీ రాక వైసీపీలో గుబులు పట్టిస్తోందట. వైసీపీ బిగ్‌బాస్‌ను ఈడీ కేసులో ఇరికించే కుట్ర జరుగుతుందన్నది వైసీపీ అనుమానం.ఈడీ దర్యాప్తు స్పీడప్ అయితే..ఈ కేసు ఎవరి టార్గెట్‌గా ముందుకు కదులుతుం దనేది మరింత క్లారిటీ రానుంది. ఇప్పటికైతే ఆరోపణలు ఎదుర్కొన్న కీలక వ్యక్తులు అందరూ అరెస్ట్ అయ్యారు. ఇక ఒక్కరిద్దరు మాత్రమే మిగిలి ఉన్నారని అంటున్నారు టీడీపీ నేతలు. మరో నెల రోజుల్లో బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందా? ఈడీ వేట ఎలా ఉండబోతుందనేది చూడాలి.




## ఏపీలో పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

ఫ్యాక్టరీని విశాఖ లేదా కృష్ణపట్నం లో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ఎవర్సెండై చైర్మన్ వివరించారు. దాదాపు 2 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ఎవర్సెండై ప్రతిపాదించింది. ఈ కొత్త ఫ్యాక్టరీను వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతంలో ఏర్పాటు చేసి దేశమంతటా ఫ్యాబ్రికేషన్ ఉపకరణాలను రవాణా చేసేందుకు వీలుగా ఎవర్సెండై ఆలోచన చేస్తోంది. ప్రతిపాదిత పెట్టుబడి ద్వారా రాష్ట్రానికి పరిశ్రమల్లో వృద్ధి, ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది. అటు అమరావతి రాజధాని నిర్మాణంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోనూ భాగస్వామ్యం అవుతామని ఎవర్సెండై ఆసక్తిని తెలిపింది. అలాగే రాష్ట్రంలోని ఐఐటీ తిరుపతి, ఐఐఐటీ శ్రీ సిటీ వంటి సంస్థలతో కలిసి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ సెంటర్ స్థాపనపైనా ఎవర్సెండై చైర్మన్ ముఖ్యమంత్రితో చర్చించారు. గతంలో బుర్జ్ ఖలీఫా, పెట్రోనాస్ టవర్ సహా చెన్నై లోని డీఎల్ఎఫ్ డౌన్ టౌన్ తారామణి ప్రాజెక్టు, గుజరాత్ లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఫ్యాబ్రికేషన్ పనుల్లోనూ పాల్గొన్నట్టు ఎవర్సెండై వివరించింది.

అనూహ్య స్పందన

సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు దయాస్పోరా సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమానికి అనూహ్య స్పందన. సింగపూర్ సహా సమీపంలోని 5 దేశాల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చిన తెలుగు ప్రజలు, ఎన్ఆర్ఐలు. సీఎం చంద్రబాబు రాకకు ముందే తెలుగువారితో నిండిపోయన ఆడిటోరియం. ప్రధాన ఆడిటోరియం నిండి పోవడంతో అనుబంధంగా ఉన్న ఆడిటోరియంలోకి సభికుల తరలింపు. ఐదు గంటల పాటు అత్యంత ఉత్సాహభరితంగా సాగిన తెలుగు దయాస్పోరా కార్యక్రమం. భార్యాపిల్లలు, స్నేహితులతో కలిసి వచ్చిన ఎన్ఆర్ఐలు. కార్యక్రమం అనంతరం దాదాపు 2,500 మందితో సీబీఎన్ ఫోటో సెషన్. రెండున్నర గంటలపాటు ఓపిగ్గా నిలబడి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగిన సీఎం. వేదికపైనే ఉండి ప్రతి కుటుంబం ఫోటోలు దిగేలా సహకరించిన మంత్రి నారా లోకేష్ . సీఎంతో మాట్లాడి వారి అభిప్రాయాలను, వారి సమస్యలను పంచుకున్న తెలుగువారు. పిల్లలతో తెలుగు దయాస్పోరా హాజరైన మహిళలను ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

## మద్యం స్కాంలో జగన్ వేలకోట్లు దాచుకున్నారు

-మొదటిపేజీ తరువాయి

కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పయ్యావుల మీడియాతో మాట్లాడారు. మద్యం స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ సక్రమమేనని.. అక్రమం కాదని స్పష్టం చేశారు. ఏపీలో అనేక ప్రాంతాల్లో డెన్‌లు ఏర్పాటుచేసి వేలకోట్లు జగన్ అండ్ కో దాచుకున్నారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ రూ.200 కోట్లు అయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అండ్ కో చేసిన లిక్కర్ స్కాం రూ.3500 కోట్లు అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే ఏపీ స్కామ్ చాలా పెద్దదని ఆరోపించారు. జగన్ అక్రమాలు బయటకు వస్తాయనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఇసుక స్కామ్‌లో ఎంత అవినీతికి పాల్పడ్డారనే విషయం త్వరలోనే బయటకు వస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను జగన్ రెడ్డి చెడగొడితే.. ఇప్పుడు చంద్రబాబునాయుడు నిలబెడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ఉద్ఘాటించారు.

## వెలుగు చూస్తున్న టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల అక్రమాలు..

**సికింద్రాబాద్:** టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల నిర్వాకం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రం అక్రమాలపై ఇప్పటికే పోలీసులు కొరడా ఝుళిపించగా.. తాజాగా ఇండియన్ స్పర్మ్ టెక్‌పై గోపాలపురం పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా ఐవీఎఫ్ విధానాలను అనుసరిస్తున్నారని గుర్తించి ఏడుగురిని అరెస్టు చేయడం సంచలనం రేపుతోంది. కాగా, రెజిమెంటల్ బజార్‌లోని ఇండియన్ స్పర్మ్ టెక్ మేనేజర్ పంకజ్ సోనీని ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు చేర్చారు. ఇండియన్ స్పర్మ్ టెక్‌లో అద్దె గర్భాల కోసం అక్రమంగా వీర్యం, అండాలను సేకరిస్తున్నట్లు దాడుల్లో గుర్తించారు. గత కొంతకాలంగా ఈ కేంద్రానికి సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఈ కేంద్రాన్ని నడుపుతున్నట్లు కనిపెట్టారు. ఈ మేరకు పంకజ్, సంపత్, శ్రీను, జితేందర్, శివ, మణికంఠ, బోరోను అరెస్టు చేశారు. వీరంతా వీర్యకణాలు, అండాలను గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని పలు ఐవీఎఫ్ కేంద్రాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. యువతీయువకులకు డబ్బులు ఎరగా వేసి వీర్యం, అండాలను క్లినిక్ నిర్వాహకులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. క్లినిక్ సిబ్బంది పోర్న్ వీడియోలు చూపించి మరీ స్పెర్మ్ కలెక్ట్ చేస్తున్నట్లు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ మేరకు క్లినిక్‌లో ఉన్న పలువురు యువకులను సైతం అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మరోవైపు 16మంది వీర్య శాంపిల్స్‌ని ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. సరోగసి కోసం ఈ స్పర్మ్‌ను వినియోగిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు సృష్టి ఫెర్టిలిటీ నిర్వాకం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ముగ్గురి నిందితులకు ఇవాళ(ఆదివారం) 14 రోజుల రిమాండ్ విధించింది మారేడుపల్లి కోర్టు. అనంతరం వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో ఏ-1 నమ్రత ఉండగా.. భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది.

## ఏపీలో కొత్తగా లక్ష మందికి ఫించన్లు

**గుంటూరు :** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భర్త చనిపోయిన వెంటనే వితంతువుకు పింఛన్ అందించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో వైసిపి ప్రభుత్వం ఈ విధానాన్ని నిలిపివేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది లబ్ధిదారులు ఎదురుచూపులు చూస్తూ




వచ్చారు. అటువంటి వారికి శుభవార్త చెప్పింది ఏపీ ప్రభుత్వం. 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 మధ్య భర్త చనిపోయిన భార్యలకు పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుంది. అర్హులంతా వారి పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. భర్త పింఛన్ ఐడి, మరణ ధ్రువ పత్రం ఇవ్వడంతో వాళ్లను అర్హుల జాబితాలో చేర్చారు.వాస్తవానికి వీరందరికీ..జూన్ 12న కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి ఏడాది అయిన క్రమంలో పింఛన్లు ఇవ్వాలనుకున్నారు. కానీ వాయిదా పడింది. జూలై మొదటి వారంలో పింఛన్లు ఇస్తామని ప్రకటించారు. కానీ మళ్ళీ వాయిదా పడింది. అయితే ఆగస్టు 1న మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వీరందరికీ పింఛన్లు అందించనున్నారు. ఆగస్టు 1న కొత్తగా లక్ష వరకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. దీంతో ప్రభుత్వం పై ప్రతినెలా రూ.43.66 కోట్ల భారం పడనుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు తెలిపారు. అయితే ఇకనుంచి భర్త చనిపోయిన వెంటనే ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకుంటే భార్యకు వితంతు పింఛను దక్కనుంది. ఇదో నిరంతర ప్రక్రియగా చేపట్టనుంది కూటమి ప్రభుత్వం.మరోవైపు దివ్యాంగులకు సంబంధించి పింఛన్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బోగస్ ధ్రువపత్రాలతో పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వచ్చిన క్రమంలో ప్రభుత్వం తనిఖీలు చేపట్టింది. గత ప్రభుత్వంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వేలాదిమంది దివ్యాంగ పింఛన్లు పొందారని గుర్తించింది. అటువంటి వారి పింఛన్లు తొలగించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 7.86 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. వీరిలో కొందరు నెలకు 6000 రూపాయల చొప్పున పింఛన్ తీసుకుంటున్నారు. అయితే చాలామందికి వైకల్యం లేకపోయినా.. ధ్రువపత్రాలు సృష్టించి అక్రమంగా తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మానసిక సమస్యలతో పాటు వినికిడి లోపం ఉందంటూ తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు పొందుతున్నట్లు తనిఖీల్లో తేలింది. అటువంటి వారిలో చాలామంది అనర్హులు ఉన్నారని.. త్వరలోనే సచివాలయాల వారిగా జాబితాలు ప్రదర్శించనున్నట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ రానుంది.

## సంపాదకీయం

# అరకోటి మంది ఓటర్లెక్కడ?

బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా నవీకరణ సుప్రీంకోర్టులో విచారణ దశలోనే వున్నా, పార్లమెంటులో అలజడి రేగుతున్నాఆ ప్రక్రియ తన దోవన తాను ముందుకెళ్తున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ గురువారం ఆ వ్యవహారం గురించి వెల్లడించిన వివరాల ప్రకారం, లక్షమందికి పైగా ఓటర్ల ఆచూకీ లేదు. 21.6 లక్షల మంది మరణించారు. మరో 31.5 లక్షల మంది శాశ్వతంగా వేరే చోటుకు వలసపోయారు. పోలింగ్ కేంద్రం స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) అడుగుతున్నా, మరో ఏడు లక్షల మంది ఇంతవరకూ తమ పత్రాలు దాఖలు చేయలేదు. తాము ఫలానా చోట ఉంటు న్నామని రుజువులు చూపక పోయినా, బతికే ఉన్నామని చెప్పకపోయినా లేదా తగిన పత్రాలుఅందజేయక పోయినా ఈ 61 లక్షల మంది ఓటర్లు జాబితా నుంచి శాశ్వతంగా కనుమరుగవుతారు. రాష్ట్ర ఓటర్లలో వీరు 7.7 శాతం. శుక్రవారం సాయంత్రంతో వీరందరికీ గడువు ముగిసిపోయింది. సవరించిన ఓటర్ల జాబితా ఆగస్టు 1న విడుదలవుతుంది. అయితే సెప్టెంబర్ 1లోగా ఎవరైనా జాబితాలో తమ పేరు లేదని ఫిర్యాదు చేస్తే పరిశీలించి, తగిన పత్రాలున్న పక్షంలో వారిని చేర్చి తుది జాబితా విడుదల చేస్తారు. నకిలీ లేదా విదేశీయులుగా గుర్తించిన వారిని తొలగించటం కోసం ప్రారంభించిన ఈ ప్రక్రియ దేశ చరిత్రలోనే మొట్టమొదటిది. 'పరిశుద్ధమైన' ఓటర్ల జాబితా రూప కల్పనే తమ లక్ష్యమని జ్ఞానేశ్ చెబుతున్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ స్వచ్ఛతా కార్యక్రమాన్ని స్వాగతించాల్సిందే. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా నడవాలంటే మెజారిటీ ఆమోదం పొందిన ప్రభుత్వాలు ఏర్పడాలి. ప్రజల ఆదరణ ఉన్నవారే పాలకులు కావాలి. నకిలీ ఓటర్లు లేదా ఈ దేశ పౌరులు కానివారు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే స్థితి ఉంటే ఆ ఎన్నికలే ప్రహసన ప్రాయమవుతాయి. ఎన్నికలు సజావుగా పూర్తవుతున్నాయన్న భావన వల్లే ఫలితాలు వెలువడ్డాక అధికార మార్పిడి శాంతియుతంగా పూర్తవుతోంది. గత దశాబ్దాలతో పోలిస్తే ఎన్నికల హింస గణనీయంగా తగ్గింది. ఇలాంటి కారణాల వల్లే విదేశాల ఎన్నికలకు మన ఈసీ అధికారులు పరిశీలకులుగా వెళ్తున్నారు. వారు సూచిస్తున్న మార్పులకు ఎంతో విలువ ఉంటున్నది. కానీ గత ఏడాది, రెండేళ్లుగా ఈసీ వ్యవహార శైలిపై విమర్శలూ, ఆరోపణలూ వెల్లువెత్తు తున్నాయి. వాటిపై అసలే స్పందించకపోవటం లేదా మరిన్ని సందేహాలు కలిగే రీతిలో జవాబీ యటం రాజకీయ పక్షాలకు ఆశ్చర్యం కలిగిస్తోంది. బిహార్ ఎన్నికల జాబితా సంగతే తీసుకుంటే సుప్రీంకోర్టు సూచించిన ఆధార్, రేషన్ కార్డు వగైరాలు పరిశీలనకు పనికి రావని అది ఎందుకు తిరస్కరించిందో అంతుపట్టదు. ఆధార్‌ను ప్రారంభించినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమని, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినాఉంటుందన్నారు. కానీ జరుగుతున్నది అందుకు విరుద్ధం. మరి విశ్వసనీయత లేని ఆధార్‌ను అన్నిటికీ అనుసంధానం చేయటం ఎందుకు? ఇప్పటికీ ఆ కార్డు సంపాదించటానికి సాధారణ పౌరులు తలకిందులవుతున్నారు. పుట్టిన చోటే నవజాత శిశువులకు ఆధార్ అందేలా తాజాగా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అటువంటి కార్డు ఓటరు గుర్తింపునకు పనికిరాదని ఈసీ ఎలా చెబుతుందో అర్థంకాని విషయం. పౌరుల్ని గుర్తించటమనే ప్రక్రియ అన్యులకు ఆసాధ్యమని, కేవలం తామే సమర్థులమని ఆ సంస్థ చెప్పదల్చుకుంటే దాన్నెవరూ అంగీకరించరు. ఎన్నికల విశ్వసనీయతపై సందేహాలు తలెత్తటంపై ఆంధ్రప్రదేశ్ మొదలుకొని మహారాష్ట్ర, హరియాణాల వరకూ ఎన్ని ఉదాహరణలైనా చూపొచ్చు. ఏపీ సంగతే తీసుకుంటే... అక్కడ ఓటింగ్‌కు గడువు ముగిసి కేవలం ప్రాంగణంలో ఉన్న వారితో పోలింగ్ పూర్తి చేయటానికి అర్ధరాత్రి వరకూ సమయం పట్టింది. అలా వేచివున్నవారి సంఖ్య ఏకంగా 51 లక్షలు! ఇది నమ్మేలా ఉందా? ఇక పోలింగ్ శాతంపై మొదటి, చివరి ఈసీ ప్రకటనల్లోని అంకెల మధ్య 12.5 శాతం తేడావచ్చింది. ఇది గతంలో ఎప్పుడూ ఒక శాతం మించిలేదు. ఇందువల్ల సగటున ఒక్కో అసెంబ్లీ స్థానంలో అదనంగా 28,000 ఓట్లు, లోక్‌సభ స్థానంలో 1.96 లక్షల ఓట్లు అమాంతం పెరిగి పోయాయి. తటస్థ సంస్థల లెక్కల ప్రకారం ఇది 87 అసెంబ్లీ స్థానాల గెలుపోటముల్ని తారుమారు చేసింది! వేరే రాష్ట్రాల్లోనూ ఇలాంటి ధోరణే కనబడిందని అక్కడి విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ సందేహాలకు సక్రమమైన జవాబు చెబితే బిహార్‌లో చేపట్టిన 'సర్'పై పెద్దగా అభ్యంతరాలు వచ్చేవి కాదేమో! కానీ ఆ సంస్థ తనకు తోచినప్పుడు మాట్లాడటం తప్ప జవాబుదారీతనాన్నీ, బాధ్యతాయుత వర్తననూ కనబరచటం లేదు. సందేహాలు పటాపంచలు చేద్దామన్న పట్టుదలను ప్రదర్శించటం లేదు. ఈసీ న్యాయబద్ధంగానే వ్యవహరిస్తున్నాననుకోవచ్చు. కానీ అలా అందరూ అనుకునేలా తన వ్యవహార శైలి వుండాలి. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థకైనా ఇది తప్పనిసరి. అందునా ప్రభుత్వాల తలరాతలను మార్చే కీలకమైన వ్యవస్థగా ఉన్న ఈసీకి ఇది మరింత ప్రాణప్రదం. దేశంలో ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి వలసలు ఎక్కువుంటాయి. అలాంటిచోటఇంత తక్కువ వ్యవధిలో ఎక్కడెక్కడినుంచో పనులు మానుకుని వచ్చి ఓటర్లుగా నమోదు చేసు కోవటానికి అవసరమైన పత్రాలు సేకరించి సమర్పించటం బడుగు జీవులకు సాధ్యమేనా? అందుకే సర్వోన్నత న్యాయస్థానం సూచించిన ఇతర ప్రత్యామ్నాయాల గురించి కూడా ఈసీ పరిశీలించాలి. ఈ మాదిరి సవరణకు దేశవ్యాప్త ఆదరణ లభించాలంటే ఇది తప్పనిసరి.

# ప్రజా ఆస్తులకు కోర్టులే రక్ష!

రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా' జూలై 19 నాటికి ఏడాది కాలం పూర్తి చేసుకున్నది. తొలి వార్షికోత్సవం సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. తాము సాధించిన ఘనతలను వివరించారు. ఈ వివరాల్లోకి పోయేముందు హైడ్రా ఆరంభశూరత్వం గురించి చెప్పుకోవాలి. హైడ్రా పుట్టుక వెనుక ప్రభుత్వ రాజకీయ కుతంత్రం ఉన్నది. విపక్ష పార్టీకి చెందిన ఒకరి వ్యవసాయ క్షేత్రాన్ని ధ్వంసం చేయాలనే లక్ష్యంతో ఇది ఆవిర్భవించింది. వస్తూనే ఆ ఫామ్‌హౌజ్‌పై పడితే అభాసుపాలవుతామని తొలి అడుగుగా ఓ నటుడి ఫంక్షన్ హాల్‌ను నేలమట్టం చేసింది. దాంతో నగరంలోని కబ్జా భూములన్నీ ప్రభుత్వ స్వాధీనంలోకి వస్తాయని ప్రజలు ఆశించారు. మొదట్లో హైడ్రా తమ దాడుల నుంచి ఎవరికీ న్యాయసహాయం దొరికే అవకాశం లేకుండా కోర్టుకు వారాంతపు సెలవులైన శని, ఆదివారాల్లో కూల్చివేత లు చేపట్టేది. తెల్లవారకముందే బుల్డోజర్లను దింపేది. ఎంత పెద్దవారినైనా వదిలేది లేదంటూ ఎన్నో భవనాలకు మార్కింగ్ చేసి, ఆ ఇంటి గోడలకు నోటీసులు అతికించింది. కానీ, చివరకు పైసా పైసా కూడబెట్టుకొని అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు కొనుక్కున్నవారిపై తమ ప్రతాపం చూపింది. చెరువు, నాలా పక్కన ఇండ్లు కట్టుకొని ఎన్నో ఏండ్లుగా బతుకుతున్నవారిని రోడ్డున పడేసింది. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడం, కోర్టు వరుస మొట్టికాయలు వేయడంతో రోజుకో కొత్త నియమావళిని ప్రకటించింది. చివరికి 2024 సెప్టెంబర్‌లో ఒక కీలక ప్రకటన విడుదలైంది. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులతో నిర్మించిన ఇండ్లను తాకేది లేదని ప్రకటించింది. అంటే ఆపరేషన్ చేశాక డాక్టర్ కోర్సు చదివిన ట్టుగా ఈ కొత్త నియమాలు వచ్చాయి. ఆఖరికి అనుమతులు లేకున్నా నివాసముంటున్న ఇండ్లను కూల్చివేయబోమని సెలవిచ్చారు. ఈ ఏడాది కాలంలో తాము హైదరాబాద్ రింగ్ రోడ్ లోపల ఉన్న ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కుల స్థలాల కబ్జాలు, రహదారుల ఆక్రమణలను తొలగించామని, తద్వారా 500 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడినట్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ సందర్భంగా ప్రకటించారు. అయితే, 'సల్కం చెరువులో ఉన్న ఫాతిమా కాలేజీని నేలమట్టం చేయ వద్దని వందల సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



సామాజిక కోణంలో పాత విద్యాసంస్థలను వదిలేయాలని నిర్ణయించాం' అని సెలవివ్వడం చర్చనీయాంశమైంది. హైడ్రా విధానం చూస్తుంటే కూల్చాలనుకుంటే ఒక కారణం, కూల్చకూడదనుకుంటే మరో సామరస్య సమాధానం చెబుతున్నట్టుగా ఉంది. ఒక నికార్సైన పద్ధతి ఏదీ లేదు. మల్లంపేట చెరువు దగ్గర కట్టిన విల్లాల్లో నిర్మాణంలో, ఖాళీగా ఉన్నవాటిని కూల్చి, నివాసం ఉంటున్నవాటిని వదిలేశారు. ఒక ప్రాజెక్టులోని నిర్మాణాలకు ఒకే సూత్రం వర్తించాలి కదా! చెరువు భూముల్లో కట్టుకున్న స్కూళ్లు, అప్పటికే నివాసముంటున్న ఇండ్లు, హైడ్రా ఏర్పాటు కన్నా ముందు కట్టిన నిర్మాణాలను కూల్చివేయడం జరగదని హైడ్రా పుట్టిననాడే ఎందుకు చెప్పలేదు? దానికి మూడు నెలల సమయం ఎందుకు పట్టింది? ఈ మధ్య కాలంలో అన్యాయంగా హైడ్రా కూల్చివేతల వల్ల నష్టపోయినవారికి దారేది? అనుమతులున్నాయని పత్రాలు చూపించినా, బుల్డోజర్లకు అడ్డంగా పండుకున్నా పోలీసులతో నెట్టేయబడ్డవారికి కొత్త నిబంధనలు వర్తించవా? అనుమతులు ఇచ్చిన అధికారులు హాయిగా ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కరెంటు, రెవెన్యూ, ఇరిగేషన్, వాటర్ సప్లయి ఉద్యోగులు హైడ్రా పరిధిలోకి రారు. హైడ్రా ఫిర్యాదు చేసినా శాఖాపరమైన విచారణ ముందుకు సాగదు. ఈ కొత్త నియమావళి ఊరకే రాలేదు. సామాన్యుల నుంచి వ్యతిరేకత, వరుసగా హైకోర్టు నిలదీతలను తట్టుకోలేక ప్రభుత్వం దిగివచ్చింది. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి కిష్టారెడ్డిపేటలోని నిర్మాణాలను ఎందుకు కూల్చివేశారని న్యాయమూర్తి ప్రశ్నిస్తే.. అమీన్‌పూర్ తహసీల్దార్ చెప్పారని ప్రభుత్వ కౌన్సిల్ సమాధానమిచ్చారు. 'ఆయన చార్మినార్ కూల్చివేయమంటే వింటారా?' అని న్యాయమూర్తి ప్రశ్నించారు. కోర్టు ఉత్తర్వుల ను బేఖాతరు చేస్తే హైడ్రా రద్దుకు కూడా వెనుకాడబోమని కోర్టు ఓ దశలో హెచ్చరించింది. ఈ ప్రభుత్వంలో ప్రజల ఆస్తులను ఇలా కోర్టులు కాపాడే దుస్థితి వచ్చింది.

# దర్యాప్తు ప్రశ్నార్థకం కారాదు!

అంతా ఎప్పటిలాగే గడిచిపోతున్నదనుకునే వేళ హఠాత్తుగా సంభవించిన పేలుడు జనాన్ని భయకంపితుల్ని చేస్తుంది. తేరుకున్న వెంటనే అది మిగిల్చిన ప్రాణనష్టాన్నీ, విధ్వంసాన్నీ కళ్లారా చూశాక ఆ భయాందోళనలు ఎన్నో రెట్లు పెరుగుతాయి. తీవ్ర గాయాలై కాళ్లూ చేతులూ తెగిపడినవారి ఆర్తనాదాలు మిన్నంటుతాయి. సమాజంలో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతాయి. నేరగాళ్లను పట్టి బంధించాలన్న డిమాండు ఊపందుకుంటుంది. తీరా దీర్ఘకాలం గడిచాక నిందితులు నిర్దోషులనీ, దర్యాప్తు లోపభూయిష్టమనీ తేలితే ప్రజానీకంలో నిరాశా నిస్పృహలు ఆవరించవా? బాధిత కుటుంబాలు మరోసారి రోదించవా? 189 మంది మరణానికీ, 816 మంది క్షతగాత్రులు కావటానికీ కారణమైన 2006 నాటి పేలుళ్ల ఘటనల్లో బొంబాయి హైకోర్టు దాదాపు 20 యేళ్లు కావస్తుండగా వెలువరించిన తీర్పు అందరినీ దిగ్భ్రాంతి పరిచింది. పోలీసులు ఈ కేసులో వెనువెంటనే 13 మందిని అరెస్టు చేశారు. వారంతా ప్రధాన నిందితులని, మరో 15 మంది పరారీలో వున్నారని తేల్చారు. నిషేధిత ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి)కి చెందిన ఈ నిందితులకు పాకిస్తాన్ ఉగ్ర సంస్థ లష్కరే తొయిబాతో సంబంధ బాంధవ్యాలున్నాయని ఆరోపించారు. పేలుళ్ల ఘటనలు జరిగిన కొద్ది రోజుల్లోనే నిందితులను అరెస్టు చేయటంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. ప్రత్యేక కోర్టు 2015 సెప్టెంబర్‌లో ఒకరు మినహా మిగిలిన 12 మందినీ దోషులుగా నిర్ధారించింది. వారిలో అయిదుగురికి ఉరిశిక్ష, మిగిలినవారికి వేర్వేరు రకాల శిక్షలు పడ్డాయి. 2021లో ఒకరు కోవిడ్ వ్యాధితో మరణించారు. జనం కిక్కిరిసి ప్రయాణించే సాయంత్రం సమయాన్ని పేలుళ్లకు ఎంచుకుని ఏడు లోకల్ రైళ్లలో బాంబులుంచి ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. తమ ముందు విచారణకొచ్చిన కేసుల్లో న్యాయస్థానాలు సాక్ష్యాధారాలను నిశితంగా పరిశీలిస్తాయి. నిందితులుగా చూపించిన వారికి ఆ ఘటనలతో వున్న సంబంధం ఏమిటో, ఏ ప్రాతిపదికన వారే కారకులని పోలీసులు నిర్ధారణకొచ్చారో తరచి చూస్తాయి. ఎంతమంది దోషులైనా తప్పించుకోవచ్చుగానీ, ఒక్క నిరపరాధికి కూడా శిక్షపడరాదన్న సూత్రమే దానికి మూలం. ఉగ్రవాదం మన దేశానికి కొత్తగాదు. దశాబ్దాలుగా అడపా దడపా ఏదో ఒక మూల అది తలెత్తుతూనే వుంది. వివిధ సంఘటనల్లో పదులకొద్దీ మంది మరణిస్తున్నారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడానికన్నట్టు కొత్త చట్టాలు వస్తున్నాయి. ఉన్న చట్టాలు మరింత కఠినతరమవుతున్నాయి. కానీ చాలా సందర్భాల్లో జరుగుతున్నదేమిటో 2006 నాటి ముంబై పేలుళ్ల ఉదంతమే తార్కాణం. 671 పేజీల తీర్పులో




ముంబై హైకోర్టు ధర్మాసనం ప్రస్తావించిన లోటుపాట్లు గమనిస్తే ఇంత నాసిరకంగా దర్యాప్తు జరిగిందా అనిపిస్తుంది. నిందితుల ప్రమేయాన్ని సందేహాతీతంగా నిరూపించాలన్న కర్తవ్యం కన్నా, ఏదో అయిందనిపిద్దామన్న ధోరణే ఉగ్రవాద వ్యతిరేక దళం(ఏటీఎస్) దర్యాప్తులో కనబడిందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించాల్సి వచ్చిందంటే పరిస్థితిని అంచనా వేసుకోవచ్చు. పేలుళ్ల ఉదంతాలప్పుడు పౌరుల్లో ఆగ్రహావేశాలు కలుగుతాయి. ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయటం లేదన్న ఆవేదన వ్యక్తమవుతుంది. రాజకీయ పక్షాల, ఇతర సంస్థల ఆరోపణలు సరేసరి. అందువల్ల దర్యాప్తు చేసేవారిపై ఒత్తిళ్లు పెరుగుతాయన్నది కూడా వాస్తవం. కానీ ఇవేవీ వారిని ప్రభావితం చేయకూడదు. ఘటనాస్థలిలో దొరికిన చిన్న చిన్న ఆధారాలతో అల్లుకుపోతూ ఒక పెద్ద కుట్రను ఛేదించినప్పుడే, నిజమైన నిందితులను పట్టుకున్నప్పుడే సమాజం సురక్షితంగా వుంటుంది. ధర్మాసనం వ్యాఖ్యానించినట్టు నిందితులను పట్టుకున్నామని, అంతా పరిష్కరించామన్న తప్పుడు అభిప్రాయాన్ని ప్రజల్లో కలిగించటం వల్ల సమాజానికి ఒరిగేదేమీ వుండదు. తప్పించుకున్న అసలు నిందితులు మరో దురంతానికి పథక రచన చేస్తారు. నిందితులుగా ముద్రపడినవారి కుటుంబాలు దిక్కుతోచక అల్లాడతాయి. జనానికి కావాల్సింది ఆ దారుణానికి పాల్పడ్డ నేరగాళ్లను పట్టుకోవటం తప్ప ఆ పేరిట ఎవరో కొందరిని నిందితులుగా చూపటం కాదు. దేశం మొత్తాన్ని పట్టికుదిపిన కేసులో సాదాసీదా దర్యాప్తు సరికాదని పోలీసు ఉన్నతాధికారులకు అనిపించకపోవటం ఆశ్చర్యం. ఎన్నో కేసుల దర్యాప్తులో పాలుపంచుకొని, ఎంతో అనుభవాన్ని గడించిన వారంతా తమ స్థాయిలోనే ఈ లోటుపాట్లను పట్టుకోవటం అసాధ్యం కాదు. కనీసం న్యాయస్థానం ముందుకెళ్తే ఎలాంటి సందేహాలు ఎదురవుతాయోనన్న బెరుకు ఎవరిలోనూ లేకపోవటం విస్మయం కలిగిస్తుంది. సాంకేతిక కారణాలతోనే ఈ కేసు కొట్టేశారని, సుప్రీంకోర్టుకు వెళ్లి దోషులకు శిక్షపడేలా చేస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. సాంకేతిక కారణాల సంగతలా వుంచి నిందితుల ఒప్పుకోలు పత్రాలన్నీ దాదాపు ఒకే మాదిరి వుండటం, పొంతన లేని సాక్ష్యాలు నిందితుల అపరాధత్వంపై సందేహాలు కలిగించాయి. తాము నిర్దోషులమని నిరూపించుకునే బాధ్యత నిందితులపైనే వుండేలా చట్టాలు పదునెక్కాయి. కానీ పోలీసులు సక్రమంగా వ్యవహరించి నేరాంగీకారంతో సరిపోలే విధంగా తిరుగులేని సాక్ష్యాధారాలు చూపలేకపోతే ఆ నిబంధన కొరగానిదవుతుంది. దర్యాప్తు ప్రక్రియకు అవరోధంగా మారుతుంది. కనీసం పేలుళ్లలో వాడిన బాంబులేమిటో ఏటీఎస్ నికరంగా చెప్పలేకపోయింది. రేపు సర్వోన్నత న్యాయస్థానం ఏం నిర్ధారిస్తుందో చెప్పలేం. ఇప్పటికైతే బాధిత కుటుంబాలకు ఖేదం మిగిలింది. ఈ తీర్పు దర్యాప్తు సంస్థల తీరుతెన్నులను మరింత పదునెక్కించగలగాలి. నిజమైన నేరగాళ్లను బోనెక్కించాలి.

# కృత్రిమ రచన

ఆత్మ అనేది కేవలం స్వర్గలోక సంబంధి కాదు. దానికి భౌతిక ఉనికి లేనంతమాత్రాన అది భావ వాదులకు మాత్రమే చెందినది కాదు. అదేంటో చూపలేకపోయినా, అది లేకపోవడమంటే ఏమిటో మనకు తెలుసు. ఈ మెటీరియలిస్టు ప్రపంచంలో ఆత్మగల్ల మనుషులను వెతికే ప్రయత్నం కాదిది. కృత్రిమ మేధ (ఏఐ) సందర్భంలో ఆత్మ ప్రాధాన్యతను అర్థం చేయించాలన్న ఆరాటం. మానవీయ సహజ మేధనూ, యాంత్రిక కృత్రిమ మేధనూ విడదీస్తున్నది ముఖ్యంగా ఆ ఒక్కటే! 'ఈ కంప్యూటర్ కాలంలో' అని చెప్పడం నుంచి, 'ఈ కృత్రిమ మేధ కాలంలో' అనడం వరకు పయనించాం. మానవ నాగరికత ఒక క్రమ పరిణామమే అయినా, అది ఒక్కోసారి పెద్ద అంగ వేస్తుంది. నిప్పును పుట్టించడం, విద్యుత్‌ను కనుగొనడం, ఇంటర్నెట్ లాంటి మరో విప్లవాత్మకమైన మార్పు కృత్రిమ మేధ అని పండితులు అంటున్నారు. మనిషి తాను ఎదిగే క్రమంలో ఎన్నో ఉపకరణాలనూ, సాంకేతిక పరిజ్ఞానాలనూ రూపొందించుకున్నాడు. ఆ ఉపకరణాలు, పరిజ్ఞానాల ఊతంగా మరింత ఎదిగాడు. కానీ ఏఐ కేవలం మనిషి చేతిలో మరో పనిముట్టు కాదు, మరో అద నపు పరిజ్ఞానం అంతకన్నా కాదు. అంతకు మించి! పర్యావరణ పరిష్కారాలు సూచిస్తుందంటున్న ఏఐ టెక్నాలజీ నిజానికి అత్యధిక కార్బన్ ఫుట్‌ప్రింట్స్‌కు కారణమవుతోందనీ, జలవనరులను విపరీతంగా తోడేస్తోందనీ పర్యావరణవేత్తలు ఇప్పటికే ఆందోళన చెందుతున్నారు. కానీ ఇవేవీ ఏఐని వ్యతిరేకించడానికి తక్షణ కారణాలు కాదు. ఇతర పరిజ్ఞానాలు కనీసం మన అంచనాలో మనిషిని సుఖపెట్టడానికి రూపొందినవి. కానీ ఏఐ ఏం చేయనుందో మనకు ఏ అంచనా లేదు! సాహిత్య ప్రపంచంలో కొంతకాలంగా ఉన్న భయం ఈ మధ్య ఒక 'ఓపెన్ లెటర్' రూపం దాల్చింది. యంత్రాలు సృష్టించిన పుస్తకాలను విడుదల చేయకూడదంటూ ఈ జూన్ నెలలో పదుల కొద్దీ రచయితలు అమెరికాలోని పెంగ్విన్ రాండమ్‌హౌజ్, హార్పర్ కొలిన్స్ లాంటి ప్రచురణకర్తలకు బహిరంగ లేఖ రాశారు.

# లక్కిరెడ్డిపల్లె మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం








**మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, నాయకులతో కలసి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి జులై 27 ( ప్రజా జ్యోతి)** ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లెలో మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి నివాస ప్రాంగణంలో లక్కిరెడ్డిపల్లె మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, హిందూపురం వైఎస్ఆర్ సిపి పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య , మండల ,గ్రామ నాయకుల తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలుకు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ. ..లిఅధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీలో16 వేల టీచర్ పోస్టుల కోసం పెట్టారని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్వత ఉద్యోగాలను కల్పించారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని మోసాగించారన్నారు. కూటమి మోసాలను వివరిద్దాం.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" (%=వమ్మిశ్రీశ్రీఅఅస్త్ర జష్ట్రుఅనతీఖుమ్మఎబం పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పద్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ ఈ బృహత్తర కార్యక్రమం పై గ్రామాలలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియ జేయాలన్నారు.గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామం లో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి లక్కిరెడ్డిపల్లె మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజల్లో చైతన్యం నింపి, టి డి పి మోసాలపై స్పష్టత నిస్తూ,జగన్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలను వివరించి గత జగన్ పాలనకు, నేటి కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసాలను వివరించాలన్నారు. కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలి ప్రజలకు చేరువయ్యేందుకు ఈ కార్యక్రమంలో కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని శ్రీకాంత్ రెడ్డి వివరించారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంతో పాటు నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసా... రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంతో పాటు నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. తమ హయాంలో వెలిగల్లు నీటిని లక్కిరెడ్డిపల్లె మండలంలోని పందిల్లపల్లె, కుర్నూతల, కస్తూరిరాజుగారిపల్లె, మద్దిరేవుల ,లక్కిరెడ్డిరెడ్డి పల్లె, దిన్నెపాడు బి ఎర్రగుడి గ్రామాలలోని చెరువులకు సాగు నీటిని అందించామన్నారు. కాలేటివాగు ప్రాజెక్ట్ పనులు నలభై శాతం పూర్తయ్యాయని, ఆ పనులు పూర్తయితే ఈ ప్రాంతం సశ్యశ్యామలం అవుతుందన్నారు. ఏడాది కాలంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మామిడి పంటను తోటల్లోనే వదిలేయడం, కొనుగోళ్లు లేక రోడ్లపైన పారేయడం వంటివి ఎప్పుడూ చూడలేదన్నారు. అధికార పార్టీ అన్యాయాలను..అక్రమాలను పిడికిలి బిగించి ప్రశ్నిద్దాం... వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏ ఇబ్బంది జరిగినా తోడుగా నిలుస్తానన్నారు. ఏ గ్రామమం లో నైనా మన పార్టీ వారు ఇబ్బందిపడితే మనమందరం ఏకమై, పిడికిలి బిగించి అధికార పార్టీ అన్యాయాలు, అక్రమాలను తిప్పిగొట్టాలన్నారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. జెడ్ పి టిసి రమాదేవి, మాజీ ఎంపిపి రెడ్డెయ్య ల నివాసంపైన దాడి చేశారని, అలాగే సంబేపల్లె మండలం నారాయణరెడ్డిపల్లె గ్రామంలో వారాది అనే బిసి నాయకుడు హత్యకు గురయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలు, నాయకులకు పెద్దపీట...జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలకు, నాయకులకు పెద్దపీట వేయడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.తనను ఆదరిస్తున్న కార్యకర్తలు, నాయకులు మేలుకు జీవితాంతం ఋణపడి వుంటానని,వారి కష్ట నష్టాలలో పాలు పంచుకుంటానన్నారు. వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏ ఇబ్బంది జరిగినా తోడుగా నిలుస్తానన్నారు. ఏ గ్రామమంలోనైనా మన పార్టీ వారు ఇబ్బందిపడితే మనమందరం ఏకమవుదామన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలి...రాబోయే ఏ ఎన్నికలలో నైనా ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలన్నారు. పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు. పాలనలో కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం: రమేష్ కుమార్ రెడ్డి పాలనలో కూటమి ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.అధికార పార్టీ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారన్నారు.రెడ్ బుక్ పాలన సాగుతోందన్నారు.జగన్ మాటమీద నిలబడే వ్యక్తి అని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ- రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేయాలన్నారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం కనపడలేదు: సుగవాసి బ్బాలసుబ్రమణ్యం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో దాడులు తప్ప అభివృద్ధి,సంక్షేమం కనపడడం లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తుండడం మంచి పద్ధతి కాదని తెలిపారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పోస్టర్ ను ప్రజలలోకి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళు దామన్నారు. కార్యకర్తలు, నాయకుల్లో జోష్... లక్కిరెడ్డిపల్లె మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో ను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. హోరెత్తిన జై జగన్ నినాదాలు... సభా ప్రాంగణం జై జగన్ , జోహార్ వైఎస్ఆర్ అనే నినాదాలతో హోరెత్తింది. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కలాడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు అంబాబత్తిన రెడ్డెయ్యా, తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి, ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి సుబ్బరాయుడు లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు భారీగా పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత సేవాలాందిస్తున్న మానవతా సేవా సంస్థ

అధ్యక్షులు డాక్టర్ షఫి నాయక్

**లక్కిరెడ్డిపల్లి జులై 27(ప్రజా జ్యోతి)** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెల వారి సమావేశం నేడు ఉదయం 9.00 గంటలకు నలంద హైస్కూల్ నందు జరిగింది. ఈ కార్యక్రమం అధ్యక్షుడు షఫీ నాయక్ అద్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మంచి విలువలతో కూడిన సేవా సంస్థ,ఈ సంస్థ చేసే కార్యక్రమాలను వివరించారు. తర్వాత కేంద్ర కమిటీ సభ్యులు వై .ప్రసాద్ యాదవ్ గారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి లో మానవతా సేవలు ఆపదలో ఉన్న అభాగ్యులదరికి చేరే విధంగా కృషి చేయాలనీ అలాగే మర్రి చెట్టు దగ్గర ప్రమాదంలో గాయ పడి మందులకు ఆర్థిక సహాయం అందించమని రమణారావు గారు చెప్పారని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం రేపు అందజేస్తామని తెలియజేశారు. జిల్లా సభ్యులు అరె శివయ్య మాట్లాడుతూ శాంతి రథం గతం రిపేర్ లో ఉంది అని దాదాపు 20వేలు ఖర్చు చేసి రిపేర్ చేశామని కలర్ వేసాక ప్రజలు ఉచితంగావాడుకోవచ్చు అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మానవతా ఉచిత సేవలు బాడీ ఫ్రిజర్ బాక్సులు, శాంతిరథలు, అబులెన్సలు,మెరిట్ స్కాలర్స్ ప్రతిభ అవార్డ్స్, ప్రమాదంలో గాయ పడ్డవారికి ఆర్థిక సాయం, ఉచిత త్రాగు నీరు, అనేక ఉచిత సేవలు అందిస్తున్నాము అన్నారు.ఈరోజు అధ్యక్షులు వారిని ప్రత్యేక అతిధి గా మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మానవతా సభ్యులు ఘన్నంగా సన్మాన్నించారు సన్మాన గ్రహీత డాక్టర్ షఫి నాయక్ మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మానవతా సేవలు అభినందనీయం అని. నా జీవితాంతం మానవతా కు అండగా అన్ని విధాలు సహాయ సహాకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షఫీ నాయక్, మానవతా ఛైర్మెన్ ఏ ఎస్ బాల సుబ్రహ్మణ్యం,కేంద్ర కమిటీ సభ్యులు - వై. ప్రసాద్ యాదవ్ గారు, కన్వీనర్ అరె. శివయ్య, కోశాధికారి పి.రవిశంకర్,జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ చైతన్య, రక్తదాత కన్వీనర్ పకీరయ్య, డైరెక్టర్స్ రమణారావు, శ్రీరాములు మానవతా సభ్యులు రవి శంకర్, చిన్న రమణ,వి ఆర్ వో కృష్ణ సాయి చరణ్ యాదవ్ ,పాల్గొన్నారు.



# బదిలీ పై వెళ్లిన గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఘన సన్మానం

సేవలకు వీడ్కోలు
- ఘనంగా సత్కరించి ,దుస్తులు అందజేసిన
గ్రామ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ,జగన్నాథ రావు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామాల్లో నివసించే ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం గ్రామాల్లో సచివాలయాలను ఏర్పాటు చేసి అందులో పలువురు ఉద్యోగులను నియమించింది.గ్రామ సచివాలయాలు ఏర్పాటై అందులో ఉద్యోగులను నియమించి నేటికీ సుమారు ఆరు సంవత్సరాలు అవుతోంది.ఇందులో భాగంగానే పొందూరు మండలం,తాడివలస గ్రామ సచివాలయంలో 11 మంది ఉద్యోగులు వివిధ హోదాలలో తమ తమ విధులను నిర్వహించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం సచివాలయం ఉద్యోగులకు సాధారణ బదిలీలు జరిపిన ప్రక్రియలో భాగంగా పొందూరు మండలం తాడివలస గ్రామ సచివాలయంలో పలువురు ఉద్యోగులు బొడ్డేపల్లి వినుషా డిజిటల్ సహాయకులు,గురుగుబెల్లి గాయత్రి సంక్షేమం మరియు విద్యా సహాయకులు,పైడి మౌనిక ఇంజనీరింగ్ సహాయకులు,బొడ్డేపల్లి లావణ్య వ్యవసాయ సహాయకులు, పెడాడ జ్యోష్న మహిళా శిశుసంక్షేమ కార్యదర్శి , పైడి కాంతారావు సర్వేర్ సహాయకులు తాడివలస గ్రామ సచివాలయం నుంచి వివిధ సచివాలయాలకు బదిలీ అయ్యారు. వీరందరూ తాడివలస గ్రామ సచివాలయంలో పనిచేసిన కాలంలో ప్రభుత్వం అందించిన సేవలను ప్రజలకు అందిస్తూ,ప్రజలకు ప్రభుత్వం నకు మధ్య వారధిలా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందినందుకు గానూ వీరు అందించిన సేవలకు గుర్తింపుగా గ్రామ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యవర్గ సభ్యులు,ప్రజలు వీరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మణెమ్మ ,జగన్నాథ రావు దంపతులు వీరికి దుశ్శాలువాతో సత్కరించి,మెమొంటోలతో పాటు వీడ్కోలు పలుకుతూ దుస్తులను అందజేశారు..అనంతరం తమ్మినైన మణెమ్మ మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడం మరింత సులభతరం అయిందన్నారు. తాడివలస సచివాలయం సిబ్బంది నిస్వార్ధంగా తమ సేవలను గ్రామస్తులకు అందించారని వారి సేవలను కొనియాడారు. ఇక్కడి నుండి వివిధ ప్రదేశాలకు బదిలీపై వెళ్తున్న వారు అక్కడ మరిన్ని సేవలను అందించి మరి పేరు తెచ్చుకుని మరింత ఉన్నత స్థానాలలో నిలవాలని ఆకాంక్షించారు. బదిలీపై తాడివలస వచ్చిన సిబ్బంది పారదర్శకంగా ఉండాలని ,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉంటూ ప్రజల సమస్యలకు పరిష్కారం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిర్లంగి చలపతి రావు , సర్పంచ్ ప్రతినిధి తమ్మినైన వెంకట జగన్నాథ రావు ,మాజీ సర్పంచ్ తమ్మి నైన వాసుదేవ రావు. ,పొందూరు పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు , , గోరింట సర్పంచ్ ప్రతినిధి చింతాడ కృష్ణ వాసుదేవరావు,తాడివలస నీటి సంఘం అధ్యక్షుడు దానేటి సత్యన్నారాయణ,మాజీ పి.ఎ.సి.యస్ డైరెక్టర్ సీపాన భాస్కరరావు,గ్రామ టీడిపి సీనియర్ నాయకులు తమ్మినైన పూర్ణరావు, యస్,ఎం,సి వైస్ చైర్మన్ అమ్మినాయుడు,దళ్లవలస పంచాయతీ కార్యదర్శి పొన్నాడ జగదీష్,పంచాయతీ కార్యదర్శి గురుగుబెల్లి రామరాజీవ్,కొత్తగా వచ్చిన సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గున్నారు.



## మై భారత్ ఆధ్వర్యంలో వి ఆర్ విద్యా సంస్థలో కార్గిల్ విజయ్ దివస్

కోఆర్డినేటర్ సోమల వెంకటేశ్వర్లు




**రాయచోటి జులై 27 ( ప్రజా జ్యోతి)** కార్గిల్ విజయ్ దినోత్సవం ను రాయచోటి వి ఆర్ విద్యా సంస్థలలో మై భారత్ ఆధ్వర్యంలో కో ఆర్డినేటర్లు వెంకటేశ్వర,వెంకట కుమార్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథి అన్నమయ్య జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ సైనికుల త్యాగం,దేశభక్తి వల్లనే ఈ విజయం సాధ్యం అయిందన్నారు.సైనికులు దేశభక్తి కి నిదర్శనం అన్నారు. కార్గిల్ యుద్ధం 1999 మే 3 తేదీ నుంచి జులై 26 వరకు జరిగింది అన్నారు, అకాడమీ కో ఆర్డినేటర్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ సౌరబ్ కాలియా, బత్రా, పద్మపాణి ఆచార్య వంటి వీర సైనికుల గురించి తెలియజేస్తూ కళాశాల విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మై భారత్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర మాట్లాడుతూ దేశం,దేశభక్తి గురించి వివరిస్తూ యువత సైన్యంలో చేరి దేశాన్ని కాపాడుకోవలన్నారు .ఈకార్యక్రమంలో మాజీ సైనికులను సన్మానించారు. దేశభక్తి గీతాలు ఆలపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


## పాతగొల్లపల్లి వైఎస్ఆర్ సిపి కార్యకర్త ప్రసాద్ యాదవ్ ను పరామర్శించిన గడికోట శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి జులై 27 ( ప్రజా జ్యోతి)** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని పాతగొల్లపల్లి కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త తమ్మెల ప్రసాద్ యాదవ్ కు ఇటీవల మెడ సమీపంలో నరం దెబ్బతిన్నది. రాయచోటి ఎస్ పి ఆఫీసు సమీపంలోని లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు చికిత్స పొందుచున్న ప్రసాద్ యాదవ్ ను ఆదివారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతుడవ్వాలని ఆయన ఆకాంక్షించారు. వైఎస్ఆర్ సిపి నాయకులు రామాంజులు, నాగేశ్వరి రెడ్డెయ్య,శ్రీను, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## దేవుని ప్రతి రూపాలు అమ్మ..నాన్నలు

**జాతీయతల్లిదండ్రుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి జులై 27(ప్రజా జ్యోతి)** దేవుని ప్రతి రూపాలు అమ్మ,నాన్న లని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అమృతం లాంటి ప్రేమను చూపేది అమ్మ,ఆప్యాయత అనురాగం పంచేది నాన్న అని పేర్కొన్నారు.తల్లిదండ్రులు పిల్లల జీవితంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, వారు పిల్లలకు మార్గ దర్శకులుగా, స్నేహితులుగా, మరియు జీవితంలో ప్రతి విషయంలో అండగా ఉంటారన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం తమ సుఖసంతోషాలను వదులుకొని వారి భవిష్యత్తు తీర్చిదిద్దే తల్లిదండ్రులుకు ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో తల్లిదండ్రులకు గౌరవం పెంచాలని, వారిని దేవుల్లుగా చూసే సంస్కృతి మరింత పటిష్టం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ తల్లిదండ్రుల దినోత్సవ శుభాకాంక్షలును శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపీఎస్ వారు గోవుల అక్రమ రవాణా అరికట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది



**కాకినాడ జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఈరోజు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు మరియు సిబ్బందితో గండేపల్లి వద్ద వాహన తనిఖీలు నిర్వహించుచుండగా ఒక అశోక్ లేలాండ్ దోస్త్ వాహనంలో నాలుగు ఆవు దూడలు ,12 ఎద్దు దూడలు అక్రమంగా తుని నుండి చిలకలూరిపేట కు తరలిస్తుండగా పట్టుకుని వాహనాన్ని సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది.

## అనంతరం వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన మిరియాల సత్యనారాయణ స్వర్గస్తులవడంతో ఈరోజు వారిని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ బాబు పరామర్శించిన వారిలో,పాట్టంశెట్టి రమేష్, మిరియాల శ్రీను, కర్ణాకుల సూరిబాబు, ముడే దుర్గబాబు,పాఠంశెట్టి గణేష్ ఇతరులు పాల్గొన్నారు.ద


## గవర్నర్ ను గౌరవపూర్వకంగా కలసిన యస్వీయూ అధికారులు



**జూలై 27 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఈ రోజు తిరుపతికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌరవ ఎస్. అబ్దుల్ నజీర్ గారిని యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తిరుపతి విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గా వారు వారిని విశ్వవిద్యాలయ ప్రగతిని గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు.

# అంగరంగ వైభవంగా జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్యనారాయణ ప్రమాణ స్వీకార మహోత్సవం





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ దంపతులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా టిడిపి అధ్యక్షు లు జ్యోతుల నవీన్ కుమార్ జగ్గంపేట సొసైటీ చైర్మన్ గా జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామానికి చెందిన బుర్రి సత్యనారాయణ(సత్తిబాబు) త్రిసభ్య కమిటీ సభ్యులు నంద చిరంజీవి, జనసేన పార్టీ నుంచి పాలి శెట్టి సతీష్ లతో కలిసి ఆదివారం ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ, మాజీ సొసైటీ చైర్మన్ జ్యోతుల మణి దంపతులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా టిడిపి అధ్యక్షు లు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ముందుగా జ్యోతుల నవీన్ తో కలిసి వందలాది మోటార్ సైకిల్ తో నరేంద్ర పట్నం నుంచి జగ్గంపేట రావులమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి రావులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుండి భారీ ర్యాలీగా జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ వద్దకు చేరుకుని బాధ్యత స్వీకరించారు. అనంతరం సీఈఓ పాఠం శెట్టి అప్పలరాజు, సొసైటీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం గోకవరం రోడ్ లోని కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలోని కూటమి నాయకులందరూ చైర్మన్ బుర్రి సత్తిబాబును త్రిసభ్య కమిటీ సభ్యులను పూలమాలతో, శాలువాల తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతుల మణి మాట్లాడుతూ సత్తిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట సొసైటీ మరింత అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నాకు అత్యంత ఆప్తుడు, నాకు రాజకీయ సలహాలు అందించే బుర్రి సత్తిబాబు సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో జగ్గంపేట మండలంలోని రైతులకు సకాలంలో రుణాల అందించి ఆదుకోవాలని అన్నారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో బుర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట సొసైటీ కి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బుర్రి సత్తిబాబు మాట్లాడుతూ నాకు రాజకీయ వనమాలు నేర్పించిన గురువు జ్యోతుల నెహ్రూ సమక్షంలో సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడం చాలా ఆనందంగా ఉందని సొసైటీని అన్ని విధాల అభివృద్ధి పరుస్తూ రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ సొసైటీని ప్రక్షాళన త్రిసభ్య కమిటీ సహకారంతో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట సొసైటీ జగ్గంపేటమండలంలో మామిడాడ , మల్లి సాల కాట్రావులపల్లి సొసైటీలను ఒకే సొసైటీగా చేయడం జరిగిందని అన్నారు. నూతన చైర్మన్ రైతులకు ఉన్న బకాయిల స్థానంలో కొత్త బకాయిలను ఇప్పించాలని ఇప్పుడు పెట్టుబడి కాలం కాబట్టి రైతులు దిగుబడి పొందిన తర్వాత బకాయలు చెల్లిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, తోట రవి, తోట గాంధీ, పుష్కర చైర్మన్ అడబాల భాస్కరరావు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుదిరెడ్ల శ్రీనివాస్, తూము కుమార్, సొసైటీ చైర్మన్లు, క్లస్టర్ ఇంచార్జిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, తెలుగుదేశం, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 9 మండలాల్లో..చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ సుడిగాలి పర్యటన...

**మంత్రి, ఎమ్మెల్యేలు, తెలుగు తమ్ముళ్లతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

**ప్రసాదరావుకు బ్రహ్మరథం పట్టిన టీడీపీ శ్రేణులు, పల్లె ప్రాంతాల ప్రజలు**

**జూలై 27 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు...చిత్తూరు పార్లమెంటు పరిధిలోని తొమ్మిది మండలాల్లో ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. 27 వ తేదీ ఉదయం హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి బయలు దేరి 08-00 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ముందుగా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్ రాజన్ తో కలిసి, చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, పద్మావతిపురంలోని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి, స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమ నాయుడు నివాసానికి చేరుకున్నారు. అక్కడికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, సి.ఆర్.రాజన్ కు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సాదర స్వాగతం పలికారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడు నివాసంలో కాసేపు సమావేశమైన ఎంపీ, ఎమ్మెల్యేలు...నగరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనలో తొలి అడుగు వంటి పలు తాజా అంశాల పై చర్చించుకున్నారు. ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలు పరచిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, నగరి నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిద్దామని నిర్ణయించుకున్నారు.

**టీటీడీ సీనియర్ నేత స్వర్గీయ రమేష్ చంద్ర ప్రసాద్ కు ఘన నివాళులర్పించిన ఎంపీ, ఎమ్మెల్యేలు**

తిరుపతి నుంచి నగరి నియోజకవర్గం,నింద్ర మండలం, ఉరూరు పేట గ్రామానికి చేరుకున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కు నింద్ర మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు.., బాణాసంచా, గజ మాలలు, మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. టీటీడీ సీనియర్ నేత స్వర్గీయ రమేష్ చంద్ర ప్రసాద్ సంతాప సభ నేపథ్యంలో.., ఆయన చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, అంజలి ఘటించారు. అలాగే రమేష్ చంద్ర ప్రసాద్ కు ఘన నివాళులర్పించి, ఆయన పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. టిడిపి శ్రేణులు కూడా చంద్ర ప్రసాద్ బాటలో నడిచి నింద్ర మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

**ఊరూరు పేటలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు**

నింద్ర మండలం నగరి నియోజకవర్గం, నింద్ర మండలం, ఊరూరు పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ స్వర్గీయ ఎన్ టి రామారావు కాంస్య విగ్రహాన్ని , జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై .. ఆవిష్కరించారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యుగపురుషుడు నట సార్వభౌమ, నందమూరి తారక రామారావు అని కీర్తించారు. ఆ మహానుభావుని స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితమై.., ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని వారు నినదించారు.

**సుడిగాలిలా పర్యటించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

నింద్ర మండలం నుంచి ప్రారంభమైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సుడిగాలి పర్యటన .., నగరి, పుత్తూరు, కార్వేటి నగరం, జీడి నెల్లూరు, ఎస్.ఆర్ పురం, పెనుమూరు, పాకాల మండలాలలో కొనసాగింది. ఈ క్రమంలో యస్.ఆర్.పురం మండలం, పిల్లి గుండ్ల గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. అక్కడ కాసేపు పార్టీ శ్రేణులతో సమావేశమై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు.

**ఎమ్మెల్యే పులివర్తి నానిని పరామర్శించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

పాకాల మండలం, పులివర్తి వారి పల్లి ఇటీవల చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నానికి మాతృ వియోగం కలిగిన విషయం విదితమే....ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. పాకాల మండలం, పులివర్తి వారి పల్లిలోని నాని నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నానిని పరామర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పి.., పార్టీ అధినాయకత్వంతో పాటు తామంతా అండగా



ఉంటామని నానికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు భరోసానిచ్చారు. అనంతరం నాని మాతృమూర్తి పులివర్తి లక్ష్మి భారతి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి అంజలి ఘటించారు. అలాగే ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. 2025 జూన్ నెల 26 తేది చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ గంధం నేని రమేష్ చంద్ర ప్రసాద్ గారి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఈరోజు నింద్ర మండలంలోని ఉరూరు పేట గ్రామం నందు ఆయనకు సంతాపం తెలియజేసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆయన పార్టీకి చేసిన సేవలను స్మరించుకొని వారి సొంత గ్రామంలో తండ్రి కోరిక మేరకు ఆయన కుమారుడు గారు ఉరూరు పేట గ్రామం నందు ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా ఈరోజు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి గారు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గు మల్ల ప్రసాదరావు గారు, నగరి నియోజవర్గం ఎమ్మెల్యే భాను ప్రకాష్ గారి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్ వీరందరి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెంట మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర చాప్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ , చిత్తూరు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నింద్ర మండలం టిడిపి నేత గంధమనేని రాజేష్ , తెలుగు దేశం పార్టీ నాయకులు రాజశేఖర్ నాయుడు, జయచంద్ర నాయుడు గంధమనేని జయశంకర్ నాయుడు, సునీల్, శ్రీధర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# తంటికొండ దేవస్థాన కమిటీని నియమించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** దేవస్థాన చైర్మన్ గా బద్దిరెడ్డి అచ్చన్న దొర నియామకం కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 27:సుప్రసిద్ధ, ప్రఖ్యాత చరిత్ర కలిగిన తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి కమిటీ సభ్యులను నియమించిన జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ. 11 మంది సభ్యులతో కూడిన కమిటీని కులాల వారిగా ప్రాంతాలవారీగా సమతుల్యంగా నియమించిన ఎమ్మెల్యే నెహ్రూ. ఎంతో ప్రఖ్యాతిగాంచిన తంటికొండ దేవస్థానానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బద్దిరెడ్డి అచ్చన్నదొర ను చైర్మన్ గా నియమించడం జరిగింది. ఆదివారం ఉదయం తంటికొండ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద కొబ్బరికాయలు కొట్టి, బద్దిరెడ్డి అచ్చన్న దొర ఆధ్వర్యంలో 30 కార్లతో , 20 బైకులతో భారీగా ర్యాలీ నిర్వహించి జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు చేరుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూనుమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తండి కొండ దేవస్థానం ఆలయ కమిటీలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ సభ్యులకు స్థానం కల్పించడం జరిగింది. నూతనంగా నియమించబడిన దేవస్థాన కమిటీకి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు అందించారు.



బద్దిరెడ్డి అచ్చన్న దొర (కాపు) జనసేన నుండి సుంకర వీరమణి (కాపు) బిజెపి తరపున ఏగి దుర్గాదేవి (బిసి- గవర), నాగులపాటి అరుణ కుమారి (బ్రాహ్మణ)చింతల నాగేశ్వరరావు( కాపు), బొట్టా రామకృష్ణ(ఎస్సీ-మాదిగ) ,పసుమర్తి సత్య కళ(ఆర్యవైశ్య),సప్పిడి పెంటరాజు ( బీసీ-శెట్టిబలిజ),మల్ల అమ్మాజీ(బీసీ గవర),వల్లూరి ప్రసాద్ (బీసీ-నాయి బ్రాహ్మణ), మడకం పద్మ (ఎస్టి -కోయ దొర), ఎక్స్ అఫీషియల్ నెంబర్ దేవస్థాన పురోహితులు పెద్దింటి దత్త ను నియమించడం జరిగింది. కమిటీ సభ్యులందరూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో దేవస్థాన ప్రతిష్ట మసక బారిందని, సమిష్టి కృషితో, దైవ భావంతో శ్రీ వెంకటేశ్వర స్వామికి సేవలందిస్తూ, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ స్వామివారు మహిమలను ఊరూరా, ఇంటింట విస్తరింప చేయాలని కమిటీ సభ్యులకు తెలిపారు. జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ తంటికొండ దేవస్థానమంటే మా కుటుంబానికి ప్రత్యేక అనుబంధమని కమిటీ సభ్యులందరూ ఎంతో బాధ్యతగా గుడికి వచ్చిన భక్తులందరికీ సకల సదుపాయాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తంటికొండ టిడిపి నాయకులు, కూటమి నాయకులు, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నియోజవర్గ స్థాయి మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈరోజు గోకవరంలో దాసరి చిన్నబాబు వారి సోదరుడు అడ్వకేట్ దాసరి సీతారామయ్య



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** (సీత బాబు) వారు అకాల మరణాన్ని చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ తోట నరసింహం , గోకవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు , గోకవరం మండలం ఎంపీపీ సుంకర వీరబాబు , ఉభయగోదావరి జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రీజనల్ కోఆర్డినేటర్ గుల్లా ఏడుకొండల , మరియు గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జగంపేట బాలాజీ నగర్ గౌరవ అధ్యక్షులుగా కిగం రమణ,

**ప్రెసిడెంట్ గాతిరుమల రాజు మురళి రాజు**



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని బాలాజీ నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కెంగం రమణ, కాలనీ ప్రెసెంట్ గా తిరుమలరాజు మురళి రాజు, సెక్రెటరీగారఘుపాత్రుని వెంకటేశ్వరరావు, ట్రెజరర్ గా డి వెంకటకృష్ణారెడ్డి ఏకగ్రీవంగాఎన్నుకోబడ్డారు, బాలాజీ నగర్ నూతన కార్యవర్గం అందరూ ఆదివారం స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాలనీలో సమస్యలను నూతన కమిటీని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భావారం ఫిల్టర్ వాటర్ బాలాజీ నగర్ కాలనీకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలో పార్క్ లో జిమ్ము ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కింగం రామకృష్ణ, బంక్ బాబు కొత్త ప్రభాకర్ , సుబ్బరాజు, ఎం శివన్నారాయణ. శ్రీధర్, బుర్రి వెంకటరమణ, జామి వెంకట్రావు, వీ నమశ్శివాయ బాలాజీ నగర్ కాలనీ వాసులందరూ పాల్గొన్నారు.

## నూతన ప్రైవేట్ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్..



**పాతపట్నం జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు ఆలయం వద్ద ఉలాస రామారావు నూతన ప్రైవేట్ లక్ష్మి బస్సును ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఆయనతో పాటుగా స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కోడి పందాలు, పేకాట, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదు

**ఎస్సై టి.రామకృష్ణ**




**తాళ్లపూడి, జులై27, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామ శివారు లో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం రావడం తో ఎస్సై టి .రామకృష్ణ ఆధ్వర్యంలో దాడి చేసి పందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి వారి వద్దనుండి రూ. 1050 నగదును ఒక కోడి, కోడికత్తి స్వాధీనపరచుకోవడం జరిగిందనితెలిపారుఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండలంలో పేకాట మరియు కోడిపందాలు అసాంఘిక కార్యక్రమాలు వంటివి నిర్వహి స్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఇటువంటి వాటిపై డ్రోన్ తో నిఘా పెట్టడం జరుగు తుందని తెలిపారు.ఈ దాడిలో ఎస్ఐ తో పాటు కానిస్టేబుల్ సురేష్, ఫణి కుమార్ ఉన్నారు

## ఘనంగా లక్ష తులసి పూజ



**తాళ్లపూడి, జులై27, ప్రజాజ్యోతి న్యూస్** ఏకధాటిగా ఐదు గంటలపాటు శ్రీ రామ నామ స్మర్వణతో వేగేశ్వరపురం శ్రీ రామ్ నగర్ రామాలయంలో ఆదివారం లక్ష తులసి పూజను వైభవంగా నిర్వహించారు. పురాణ ఉపన్యాసకులు బ్రహ్మశ్రీ పరస రాధాకృష్ణ 15 నెలలుగా చేస్తు న్న సంపూర్ణ రామాయణ ప్రవచనాలు పూర్తయిన సందర్భంగా లక్ష తులసి పూజతో ముగింపు వేడుకను ఘనంగా నిర్వహించారు. శ్రీ రామ కోటి వ్రాస్తున్న వందమంది రామభక్తులు శ్రీరామ నామ స్మరణ చేస్తూ లక్ష తులసి పూజను భక్తి శ్రద్ధలతోనిర్వహించారు.తులసి దళాలతో విష్ణుపూజ చేస్తే కలిగే ఫలితాలను రాధాకృష్ణ భక్తులకు వివరించారు.పూజ అనంతరం చేసిన అలంకరణ భక్తులను విశేషంగా అలరించింది

# శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో పలువురు ప్రముఖులు...





**జూలై 27 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని పలువురు ప్రముఖులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మనీంద్ర మోహన్ శ్రీవాస్తవ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్., పార్లమెంట్ కమిటీ సభ్యులు కామనేని శ్రీనివాసరావు, చంద్ర ప్రకాష్ గోయల్. కుటుంబ సమేతంగా శ్రీ పద్మావతి అమ్మవారిని వేరువేరుగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద చేరుకున్న వీరికి ఘన స్వాగతం లభించింది. శ్రీ పద్మావతి అమ్మవారి కుమార్చన సేవలు పాల్గొన్నారు రుత్వికులు ఆశీర్వచనం పలకగా ఆలయ అధికారులు వీరిని శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, సూపరింటెంట్లు రమేష్ ప్రసాద్ ఇన్స్పెక్టర్లు చలపతి సుబ్బరాయుడు ఆలయ అర్చకులు బాబు స్వామి ,శ్రీనివాసాచార్యులు ఏవీఎస్ఓ రాధాకృష్ణ తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందించదమే ఎస్.వి.ఐ.సి.సి.ఏ.ఆర్ లక్ష్యం

**జూలై 27 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి హెల్త్ : రోగులకు నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందించడమే శ్రీ వెంకటేశ్వర క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎస్.వి.ఐ.సి.సి.ఏ.ఆర్) లక్ష్యం ఆదిశగా అడుగులు వేస్తోందని హూమీ భాభా క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహంత్ శెట్టి, ఎస్.వి.ఐ.సి.సిఏఆర్ వైద్య నిర్దేశకులు డాక్టర్ పెనుమాడు ప్రశాంత్, ముఖ్య అతిథి ఆన్లైన్ ద్వారా ఏపీ ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, గౌరవ అతిథులు టాటా మెమోరియల్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ కైలాష్ శరు, ఎన్టీఆర్ వీఎస్టి టీ సీఈవో దినేష్ కుమార్ అన్నారు. రెండు రోజులు పాటు ఎస్.వి.ఐ.సి.సి.ఏ. ఆర్లో జాతీయ క్యాన్సర్ గ్రిడ్- ఏపీ స్టేట్ చాప్టర్ 3వ వార్షిక సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా పాల్గొన్న అతిథులు, గౌరవ అతిథులు అందరికి అందుబాటులో ఉండే క్యాన్సర్ చికిత్సపై ప్రత్యేక దృష్టి పెట్టారు. జాతీయ క్యాన్సర్ గ్రిడ్ (ఎస్సీజీ) రూపొందించిన చికిత్స మార్గదర్శకాలను కేంద్ర




ప్రభుత్వం ఏపీలోని అన్ని క్యాన్సర్ కేంద్రాలలో ఒకే విధంగా అమలు చేయడం ఈ చాప్టర్ ముఖ్య ఉద్దేశ్యం అని వారు స్పష్టం చేశారు. గతంలో 2023, 2024లో కూడా విజయవంతంగా ఈ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఎస్.వి.ఐ.సి.సి. ఏఆర్ ఇది టాటా ట్రస్ట్ అని, టీటీడీ భాగస్వామ్యంలో అందరికి నాణ్యమైన క్యాన్సర్ చికిత్సను అందించడం, వైద్య రేడియేషన్ శస్త్ర చికిత్సలతో పాటు పాలియేటివ్ కేర్ కూడా అందిస్తున్న విషయాన్ని డాక్టర్ల బృందం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుంచి డాక్టర్ల బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలకు కనీస సౌకర్యాలు కల్పించండి

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు గత ప్రభుత్వం జగ్గంపేటలో జగనన్న కాలనీలో 2900 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని, సుమారు 1000 మంది గృహాలు నిర్మించుకున్నారని సుమారు 500 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని జగనన్న కాలనీలో గోతులు, బురద రోడ్లలో ప్రయాణించలేక, త్రాగడానికి నీళ్లు లేక కనీస వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని జగనన్న కాలనీ ప్రజలు తమ సమస్యలు పాటంశెట్టి సూర్యచంద్రకు తెలిపారు.ఈ సందర్భంగా పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీలో స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మాణానికి ప్రభుత్వం సహకరించిందని రహదారి నిర్మాణం, త్రాగునీటి సదుపాయం చేయకపోవడం వల్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని,




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాకు సిమెంట్ రోడ్లు వస్తాయని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురైందని ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి సిమెంట్ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారని సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సమయం పట్టేలా ఉంటే ప్రజలు రాకపోకలకు వీలుగా ఉండే విధంగా కనీసం రోడ్లమీద క్వారీ డస్ట్ అయినా వేయించాలని, త్రాగునీటి సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులు, పాలకులు వచ్చి జగనన్న కాలనీలో సమస్యలు పరిశీలించి తక్షణం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు

# చంద్రబాబునాయుడు సారధ్యంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి,నేతలకు అత్యున్నత గౌరవం

... పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..

**పాతపట్నం జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సారాథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం దక్కిందని కొనియాడారు. ఉత్తరాంధ్రాను అభివృద్ధి చేయడంలోనే కాదు ఇక్కడ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడంలో కూడా తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైంది. ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజు కి గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరాపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం సామాన్య కుటుంబం నుండి వచ్చిన సాధారణ కార్యకర్త కలిసెట్టి అప్పలనాయుడుని ప్రాధాన్యతనిచ్చి ఎంపి గా చేయడం, రైతు కూలీ కుటుంబం నుండి వచ్చిన నాలాంటి సామాన్యుడిని ఎమ్మెల్యేను చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమైందని ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు ఆలయాలకు వేల ఎకరాలను ధార దత్తం చేసిన అశోక్ గజపతి రాజు ని గత వైసిపి ప్రభుత్వం మానసిక శోభకు గురిచేసిందని గుర్తుచేసారు.గత టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసిందని,కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని.ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టిసిఎస్,కాగ్నిజెంట్,గూగుల్ డేటా సెంటర్లను విశాఖకు తరలివచ్చాయి.ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు




కేటాయించారు.ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణ అభిమానానికి నిదర్శమని కొనియాడారు.ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి నాయకులు మీడియా మిత్రులు పాల్గొన్నారు..

# బాలాజీ నగర్లో మౌలిక వసతుల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకోరా


శుభోదయం కార్యక్రమంలో ప్రశ్నిస్తున్న సీనియర్ నాయకులు రేగేటి షణ్ముఖరావు..

**పాతపట్నం జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలో బాలాజీ నగర్ 1,2,3 వీధులలో శుభోదయం కార్యక్రమాన్ని సీనియర్ నాయకులు రేగేటి షణ్ముఖరావు ఆయన మిత్ర బృందంతో కలసి చేపట్టారు. మూడు వీధుల్లో ముఖ్యంగా మౌలిక వసతులు లేవని, ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న అధికారులు పట్టించుకోక పోవడంతో ఆ వీధివాసులు తమ సమస్యలను సీనియర్ నాయకులు రేగటి షణ్ముఖరావు కు తెలిపారు. అనంతరం రేగేటి షణ్ముఖరావు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో అభివృద్ధిగా చెప్పుకునే ఒక అపసవ్య అభివృద్ధి నమూనా చలామణిలో ఉన్నదిప్పుడు,ప్రజా సమస్యలను తమ బాధలను ఎంతోమంది నాయకులు తెలిపిన నాయకులు వారి యొక్క స్వలోభాల కోసం పని చేస్తున్నారే తప్ప ప్రజల కోసం




ఆలోచన లేదని ఎద్దేవా చేశారు.ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు కూడా పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు,తప్పనిసరిగా అధికారులు బాలాజీ నగర్ లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని ప్రజలకు మౌలిక వసతులలో ప్రధానంగా త్రాగునీటిని, రోడ్లును కల్పించి,కాలువలు పారిశుధ్యం చేసి,విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి తమ యొక్క బాధ్యతను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు యువనాయకుడు సింగుపురం మురళి,ఎడ్ల గోవిందరావు ,కే. చిన్నారావు జన్నీ సింహాచలం జన్నీ చలపతిరావు రాధాకృష్ణ, విశ్రాంతి డీఎస్పీ కలమట నాగేశ్వరరావు పెద్దింటి హేమంత్ కుమార్, బమ్మిడి వైకుంఠరావు, జానం కేశవరావు, కరువులు ,విజయ్ కుమార్ దకర ప్రకాశరావు, పోత్రకొండ ధనుంజయ్, బాబురావు పొట్నూరు సోమేశ్వరరావు, రాము ,శ్రీను,గౌరీ శంకర్ వి.వి.కుమార్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, సదా మీ సేవ మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండలం వసప లో ఇసుక అక్రమ తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..

**కొత్తూరు జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్..** వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొత్తూరు మండలం వసపలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతుండడంతో నాయకులతో కలిసి ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించారు.వసప వద్ద అక్రమంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలు, నది మధ్యలో అడ్డుకట్టలు వేయడం వల్ల నది ప్రవాహ దిశ మారుతోందని దీనివల్ల చుట్టుపక్కల గ్రామాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. నది ప్రవాహ దిశ మారడం వల్ల సమీప గ్రామాలు వరదల బారిన పడి ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, దీనివల్ల ప్రజలకు తీరని నష్టం వాటిల్లుతుందని అన్నారు. రైతుల పొలాల్లో రోడ్లు నిర్మించి ఈ కార్యకలాపాలు చేస్తున్నారన్నారు. ఈ అక్రమ తవ్వకాలను తక్షణమే అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అనంతగిరి మండల గ్రామ పంచాయతీ కమిటీ పార్టీ ఎన్నికలు రద్దు .

**జులై 27. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** పార్టీ ఆదేశాల మేరకు ఇటీవల కాలంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మండలగ్రామ పంచాయతీ కమిటీల ఎన్నికల నిర్వహణ జరిగిన విషయం తెలిసిందే. అయితే తెలుగుదేశం పార్టీలో ఉన్న మండల నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి తరచూ గొడవలు పడడం. పార్టీ పరువును బజారుకీడుస్తూ పత్రికలుకెక్కడం ఎన్నికల నిర్వహణ సమయంలో ఎన్నికల నిర్వహణ పరిశీలకులు శివరామకృష్ణ పై కొందరు నాయకులు తిరుగుబాటు చేయడం వంటి అనేక కారణాల వలన గ్రామపంచాయతీ కమిటీ ఎన్నికలను పార్టీ అధిష్టానం రద్దు చేసినట్లు విశ్వనియ సమాచారం. అంతేకాకుండా ఎన్నికల నిర్వహణ సమయంలో సభ్యుల ఎంపికలో అవకతవకలు. పేర్లు మార్పులు తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని కమిటీలను రద్దు చేశారనే ఆరోపణలు వెలువడ్డాయి కమిటీలనుతాత్కాలకంగారద్దు చేశారా. లేకపూర్తిగారద్దుచేశారా అనే సమాచారం లేదు. ఎన్నికలు నిలిపివేయడమే సమంజసం అని ఒకవేళ మండల పార్టీ అధ్యక్ష ఎంపిక ఎన్నికలు జరిగి ఉంటే రెండు వర్గాల గొడవలు తీవ్రస్థాయికి వెళ్లి ఉండేవని కార్యకర్తలు. నాయకులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.మునుముందుకు ఒకవేళ ఎన్నికలు జరిగితే ఇదే పద్ధతి కొనసాగే అవకాశం ఉందని కొంత కాలంకమిటీ.అధ్యక్ష ఎంపిక ఎన్నికలు నిలిపి వేయడమే మంచిదని నాయకులు అంటున్నారు.

## సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ పాస్ట్రేట్ కమిటీ ఎన్నిక

-సెక్రటరీగా ఇమ్మరాజు విలియం బెనహర్, ట్రెజరర్ గా నాగరాసరి చెన్న రాయుడు.



**బద్వేల్ జులై 27 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణం లోని సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ పాస్ట్రేట్ కమిటీ సెక్రటరీగా ఇమ్మరాజు విలియం బెనహర్, ట్రెజరర్ గా నాగదాసరి చెన్నరాయుడు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సాయంత్రం బద్వేల్ లోని సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ నందు డీనరీ చైర్మన్ రెవ.వేల్పుల ప్రసాద్, ప్రెస్బిటర్ రెవ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాస్ట్రేట్ కమిటీ ఎన్నిక జరిగింది. 2025-28 ట్రైనియం కు గాను కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సెక్రటరీగా ఇమ్మరాజు విలియం బెనహర్, ట్రెజరర్ గా నాగదాసరి చెన్నరాయుడు, కౌన్సిల్ మెంబర్స్ గా జనరల్ విభాగం నుండి పెద్దీటి రవి సుధాకర్ బాబు, మహిళా విభాగం నుండి ఎ.మేరీ జయశీల, యూత్ విభాగం నుండి తంబకూరి రాజా లారెన్స్, డీనరీ కమిటీ సభ్యులుగా అల్లూరి సుధాకర్, వీరదాసరి వసుంధర పాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు జింకా శాంతమ్మ, సమ్మెట ఐజయ్య లు నామినేటెడ్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ఈ కమిటీ మూడు సంవత్సరాల కాలం పాటు కొనసాగుతుంది. ఈ సందర్భంగా సెక్రటరీ విలియం బెనహర్, ట్రెజరర్ చెన్న రాయుడు లు మాట్లాడుతూ తమపై విశ్వాసంతో తమ ప్యానెల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన సిఎస్ఐ సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తమ కమిటీ ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధికి పాటుపడతామని, పారదర్శకంగా పాలన సాగిస్తామని తెలిపారు.

## ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు మంత్రి పదవి ఇవ్వాలి.

**ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ డిమాండ్ .**



**పోడూరు, జులై 27,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆచంట ఎమ్మెల్యే పితాని ద్ సత్యనారాయణ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య జాతీయ బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం మట్టపర్రు, పెనుమదం, జున్నూరు గ్రామాలలో ఆదివారం ఆయన కొంతమంది బీసీ సంఘాలను,బీసీ కులాల నటులను కలసి ఉద్యమంలో భాగస్వామి కావాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 32 లక్షల మంది జనాబా ఉండగా అందులో 17లక్షలమంది బడుగు బలహీన వర్గాలకు చెందిన 139 బిసి కులాల జనాభా ఉండగా కనీసం కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యిన తర్వాత బి సి లకు తీరని అన్యాయం చేసిందని, ఈ పరిస్థితిలో బి సి లకు న్యాయం చేయాలంటే ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అన్నారు.బీసీలను ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఓటు బ్యాంకు గా వాడుకుని వదిలేస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు అంగర రామ్మోహన్ ని కూడ పట్టించుకోవడం లేదని, ఇంకా జిల్లాలో ఈ మధ్యన వేసిన నామినేట్ పదవులలో కూడా బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే లోకల్ బాడీ ఎన్నికలలో బీసీ కులాల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం బలిఅవ్వక తప్పదన్నారు.కూటమి ప్రభుత్వంను కావాలని గెలిపించిన బీసీలు ఓడించడం పెద్ద కష్టం కాదన్నారు.దానికోసం ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నికి ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ మరియు ముఖ్య నేతలు వింజరపు శంకరం,నీలంశెట్టి సత్యప్రసాద్,గబ్బిడి నరసింహరాజు (స్వామి), వి.శ్రీనివాసరావు,కె.సుబ్బారావు,మందపాటి సాయింజనేయులు తదితర బీసీ కులాల, బీసీ సంఘాల నాయకులు,కోరుకుంటున్నారు.

# అభివృద్ధి ,సంక్షేమమే కూటమి ధ్యేయం

- ప్రజా ఆకాంక్షలు , అవసరాలకు అనుగుణంగా సుపరిపాలన
- ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు చంద్రబాబు
- పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు ,క్లస్టర్ యూనిట్ ఇంచార్జి కూన వెంకట సత్యన్నారాయణ ,జిల్లా టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు





**పొందూరు ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ ఇంచార్జి కూన వెంకట సత్యన్నారాయణ జిల్లా టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి. చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలిసి పొందూరు మండలం కోటిపల్లి మజ్జిల పేట పెనుబర్తి, గోరింట తుంగ పేట గ్రామాల్లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి తెలుగుదేశం పార్టీ ఏడాది కాలంలో సాధించిన విజయాలను ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన వెంకట సత్యన్నారాయణ ,గాడు నారాయణ రావు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం గల చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ ఒక్క హామీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికీ సంక్షోభ పరిస్థితి లో కూడా ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. పేద వాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించి 5 రూపాయలకే అల్పాహారం మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఫించన్ దారులకు వెయ్యి రూపాయలు పెంచడానికి వైసిపి ప్రభుత్వానికి నాలుగు సంవత్సరాల సమయం పట్టిందని కానీ కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం అధికారం లోకి రాగానే అవ్వా తాతలకు నెలకు రూ. 4 వేలు ఫించన్ , దివ్యంగులకు నెలకు రూ. 6 వేలు అందజేస్తున్నారని తెలిపారు. ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సుపరి పాలనతో ఇది మంచి ప్రభుత్వం అని రుజువు చేశారన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు .పార్టీకి ప్రజలకు అనుసంధాన కర్తలుగా సాధికార సారథులు మెలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగపేట సర్పంచ్ పప్పల వేణు గోపాలం గ్రామ పంచాయతీ సర్పంచులు,బూత్ కమిటీ కన్వీనర్లు సాధికార సారథులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఉక్కు పరిశ్రమపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

**బద్వేల్ జూలై 27 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో రాష్ట్రంలోని ఎంపీలు కడప ఉక్కు పై గళం విప్పాలని తదనంతరం ఉక్కుకు నిధులు రాబట్టాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఆదివారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ కేంద్రం కడప ఉక్కు పైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు కాలేదు అన్నారు విభజన హామీ అయినా కడప ఉక్కు పైన కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందన్నారు రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు మారుతున్న ఉక్కు నిధులు రాబట్టడంలో విఫలం చెందాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి ముఖ్యమంత్రులు మారుతున్నారు ఉక్కు శిలాఫలకాలకే పరిమితం అవుతున్నాయి ఉక్కు పరిశ్రమను ఎన్నికల హామీగానే చూస్తున్నారు కానీ వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమ ఏర్పాటుకు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని వారు ప్రశ్నించారు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో అయినా మన రాష్ట్ర ఎంపీలు కడప ఉక్కు పరిశ్రమ పైన గళం విప్పి నిధులు రాబట్టాలని వారు కోరారు కడప ఉక్కు కోసం రాబోవు రోజులలో పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని అవసరమైతే కడప ఉక్కు పరిశ్రమ కోసం రాష్ట్రవ్యాప్తంగా డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్,ఎస్ కే ఆదిల్ ఉపాధ్యక్షులు యువరాజ్, సుధాకర్,సహాయ కార్యదర్శి నరసింహ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఉద్యోగి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి







..... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ఇర్రిపాకలో ఎలక్ట్రికల్ ఈఈ కాకినాడ నల్లం ఉదయభాస్కర్ ఏడు కుటుంబాలకు 70,000 ఆర్థిక సహాయం

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా జగ్గంపేట జులై 27: పి4 కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని మార్గదర్శులుగా నిలవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. పి4 కార్యక్రమంపై ఆదివారం జగ్గంపేట మండలం ఇర్రిపాకలో అరవాల అప్పారావు, రామిశెట్టి అప్పారావు, కంద అప్పలరాజు, మాగాపు వెంకటరత్నం, సోమిశెట్టి అన్నపూర్ణ, నాగమల్లి సుబ్బలక్ష్మి, పి నేరెళ్ళకు జ్యోతుల నెహ్రూ సోదరులు జ్యోతుల సుబ్బారావు అల్లుడు ఎలక్ట్రికల్ ఈఈ కాకినాడ నల్లం ఉదయభాస్కర్ కుటుంబం ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున 70,000 రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అదేశించారని తెలిపారు. నియోజకవర్గంలో గల అధికారులు, వారి సిబ్బంది ఒకటి కంటే ఎక్కువ కుంటుంబాలను దత్తత తీసుకోవాలని తెలిపారు. సమాజంలో 20శాతం ఉన్నత వర్గాల వారు 20 శాతం అట్టడుగు వర్గాల వారిని దత్తత తీసుకొని పేదరికం నుండి బయటకు తీసుకువచ్చేందుకు నియోజకవర్గానికి నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి గ్రామంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులను గుర్తించాలని తెలిపారు. ఈ స్వచ్ఛంద కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఆగస్టు 15న ప్రారంభమయ్యే కార్యక్రమానికి వచ్చేనెల 5లోగా బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించి నమోదు చేయాలని తెలిపారు. పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులే కాకుండా ఇతర రంగాలకు చెందిన వారు కూడా వారి వద్ద పనిచేస్తున్న కుటుంబాలను లేదా ఇతర పేద కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక, ఆర్థికేతర అంశాలలో సహాయం, తోడ్పాటు అందించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈరోజు ఏడుగురికి 70,000 ఆర్థిక సహాయం అందించిన నల్లం ఉదయభాస్కర్ ను ఎమ్మెల్యే దంపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బస్వా చినబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, పిఓపిఆర్డి భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రహారాజపాలెంలో"మినీ కిసాన్ మేళా ఆగస్టు 2025"

**పాతపట్నం జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం మండలం ప్రహారాజపాలెం గ్రామంలో రైతుల కోసం జరిగిన "మినీ కిసాన్ మేళా ఆగస్టు 2025" విశేషంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని పర్లాకిమిడి వద్ద ఉన్న సెంచురియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ లో ఫైనల్ ఇయర్ బి.ఎస్.సీ (అగ్రికల్చర్) చదువుతున్న విద్యార్థులు రా.వే(రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్) ప్రోగ్రామ్ సందర్భంగా గణంగా నిర్వహించారు. ఈ మేళాకు ప్రహారాజపాలెం గ్రామం రైతులతో పాటు చుట్టూ పక్కల ఉన్న పాతపట్నం,బైరాగిపాలెం రైతులు కూడా వచ్చారు... సభ అధ్యక్షుడుగా పాతపట్నం సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు విచ్చేయగా ముఖ్య అతిథులుగా పాతపట్నం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వైకుంఠరావు, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ చిన్నమ్మి, సెంచురియన్ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన ప్రొఫెసర్ వేణుగోపాలరావు , డాక్టర్ అశోక్ కుమార్,డాక్టర్ క్రిష్ణం రాజు ,డాక్టర్ త్రివేణి సభకు ఆకర్షణగా నిలిచారు. సెంచురియన్ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన వ్యవసాయ ప్రొఫెసర్లు, సైంటిస్టులు, నిపుణులు రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో అధునాతన వ్యవసాయ సాంకేతికతలు, డ్రోన్ టెక్నాలజీ, కొత్త వ్యవసాయ సాగు పద్ధతులు మరియు వ్యవసాయ పరికరాల ప్రదర్శనలు జరిగాయి. రైతుల కోసం అవగాహన కార్యక్రమాలు, ప్రాక్టికల్ డెమోలతో వారికి కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందించబడింది. ప్రహారాజపాలెం కిసాన్ మేళా కార్యక్రమం సందర్భంగా కళాశాల విద్యార్థులు స్టీవియా మొక్కలు, రోజా మొక్కలు, మనీ ప్లాంట్లు, వర్మీ కంపోస్ట్ తో పాటు బెండీ, సొరకాయ వంటి కూరగాయలు మరియు సీతాఫలాలు, కమలా వంటి పండ్లను విక్రయించారూ. అంతేకాక, తేనెటీగల పెంపకానికి ఉపయోగించే పరికరాలను కూడా ప్రదర్శించారూ. ఈ కిసాన్ మేళాలో రైతులు సెంచురియన్ కళాశాల ప్రొఫెసర్లతో ప్రత్యక్షంగా ముఖాముఖి చర్చలు నిర్వహించి తమ పొలాల్లోని సమస్యలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ముఖ్యంగా పురుగుమందుల వినియోగంపై అవగాహన, సీజను అనుగుణంగా విత్తన ఎంపిక, పంటల రకాలు వంటి అంశాలపై విలువైన సమాచారం పొందారు. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులు జే. శైలుష శరణ్య, ఏం. దమయంతి, ఏం. కీర్తన, జి. అనూష, జి. కిరణ్మయి, పి.దీప్తి, వి. స్రవంతి, పి.నాగలక్ష్మి, టి. సుచరిత, ఎల్. మౌనిక, ఏ.ఆరతి. రైతుకు లబ్ధి చేకూర్చే దిశగా సెంచురియన్ విశ్వవిద్యాలయం ఒక అడుగు వేస్తోంది, అలాగే మనం కూడా మన రైతుని కాపాడుకోవడానికి ఒక వంతు సహాయం చేద్దామని వారు తెలిపారు..




## సాయిబాబు నాయుడు కు. పలువురు పరామర్శ



**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం పెంట గ్రామంలో గత కొన్ని రోజులుగా సయాటిక్ నొప్పి తో బాధపడుతున్న తూర్పు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడు ను తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు బాతువ సర్పంచ్ డబ్బాడ్ ఆదినారాయణ పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మనోధైర్యం తో ఉండాలని తెలిపారు. పరామర్శించిన వారిలో గొర్లె విజయ్ కుమార్ పొగిరి నారాయణ రావు ,టీ. చంటి, విద్యా కాలేజీ కరస్పాండెంట్ , మజ్జి పెంట నాయుడు వాసు రాము రామారావు సన్ స్కూల్ ,కర స్పాండంట్ అచ్చుతారావు తదితరులు ఉన్నారు.

## ఏ సి ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్గా జింకల వేణుగోపాల్ నియమకం



**గుంతకల్లు జూలై 27 (ప్రజా జ్యోతి):** గుంటూరు నందు కోల్డ్ పెన్షనర్ భవనంలో ఆదివారం ఏ సి ఎఫ్ వారు నిర్వహించిన సమావేశంలో గుంతకల్లు పట్టణానికి చెందిన భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి జింకల వేణుగోపాల్ ని అనేసిలేషన్ ఆఫ్ కాస్ట్ ఫిలిసి స్టేషన్ అసోసియేషన్ (ఏ సి ఎఫ్) అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది. ఈ సమావేశం నందు ఎగ్జామ్స్ విన్నర్స్ పిలిసి టేషన్ కు సన్మానిస్తూ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన విన్నర్స్ కు మీలో ఎవరు బహుజన టెలివిజన్ కార్యక్రమమునకు సెలెక్ట్ అయిన వారికి అలాగే ఏసిఎఫ్ జిల్లా కోఆర్డినేటర్స్ ఎన్నుకో వడం జరిగింది. అనంతపూర్ జిల్లా నుండి భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి జింకల వేణుగోపాల్ ని ఏసిఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ గా ఎన్నుకోవడం జరిగిందని వేణుగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల నుండి విచ్చేసి నటువంటి కోఆర్డినేటర్స్ కు భారత రాజ్యాంగాన్ని ప్రజల లోకి ఎలా తీసుకెళ్లాలని విషయంపై వివరించారు. ప్రఖ్యాతి సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు సభ అధ్యక్షతన వహిస్తూ జరిగిన ఈ కార్యక్రమంలో 70 ఏళ్ల భారత రాజ్యాంగం విశ్లేషణా త్మక పరిచయం అని శేట్టి సాయి కుమార్ రచించిన పుస్తక ప్రచారణ ఆవిష్కరిం చడం జరిగినది.అనంతరం ఏ సి ఎఫ్ వ్యవస్థాపకులు దేవరాజ్ కుమారుడి పుట్టినరో జు పురస్కరించుకొని కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం వక్తులు మాట్లాడుతూ భవిష్య త్తు కార్యక్రమం ఈ రాజ్యాంగం నేను ఎందుకు చదవాలి,నాకేం అవసరం,ఏం తెలుసుకోవాలి అనేదానిపై వక్తులు మాట్లాడారు.

## లక్కిరెడ్డిపల్లి వాసి అండర్ 14 స్పోర్ట్స్ క్యాటగిరిలో గోల్డ్ మెడల్ గెలుపొందిన చింతమాణి అభినయ్




**లక్కిరెడ్డిపల్లి జులై 27(ప్రజా జ్యోతి)** కడప జిల్లా నాగార్జున మోడల్ స్కూల్ వేదికగా జరిగిన సెకండ్ సౌత్ జోన్ ఫీల్డ్ ఇండోర్ ఆర్చరీ ఛాంపియన్షి ప్ 2025 లో లక్కిరెడ్డి పల్లకి చెందిన చింతమాణి అభినయ్ అండర్- 14 కాంపౌండ్ 5 కేటగిరి లో గోల్డ్ మెడల్ సాధించి ప్రథమ స్థానంలో నిలబడ్డాడు. అభినయ్ 8వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు హరినాథ్ లక్ష్మీప్రసన్న అభినందనలు తెలియజేశారు. ఈ పోటీలో తమిళనాడు ,కేరళ ,కర్ణాటక ,మహారాష్ట్ర ,ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ, పాండిచ్చేరి కి చెందిన ఆర్చర్స్ పాల్గొనడం జరిగింది.

## కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి, పిడుగుపల్లి గ్రామాలలో ప్రజలతో మమైకం.....



**కలసపాడు ప్రజా జ్యోతి (జూలై 27 )**మహాకూటమి ప్రజలను మహా మోసం చేసిందని కలసపాడు మండల వైఎస్ఆర్సిపి నాయకులు సగిలి సుదర్శన్, జెడ్పిటిసి అంకన గురివిరెడ్డి, సుధా రామకృష్ణారెడ్డి, చిత్తా రాజశేఖర్ రెడ్డిలో తెలిపారు. ఆదివారం కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి, పిడుగుపల్లి గ్రామాలలో చంద్రబాబు మేనిఫెస్టో పై వారు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాకూటమి ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి, పథకాల అమలు చేయకుండా ప్రజలను మోసగించిందన్నారు. ప్రజలను మోసగించిన ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో గద్దె దింపాలని వారు ప్రజలను కోరారు. సందర్భంగా ఒక్కోక కుటుంబం చంద్రబాబు ఇచ్చిన అబద్ధ హామీల వల్ల ఎంత నష్టపోయింది. సర్వేలు నిర్వహించి వారికి తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అన్నారెడ్డి భాస్కర్ రెడ్డి, కలసపాడు సర్పంచ్ రాంబాబు, మహానంది పల్లె మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, భాస్కర్ రెడ్డి, దిగువపల్లె సింగరయ్య, తంబళ్లపల్లె అంకిరెడ్డి, తెల్లపాడు ఎంపీటీసీ నారాయణరెడ్డి, సర్పంచి జయన్న, పెండ్లిమర్రి పంచాయతీకి చెందిన ముత్తుముల శ్రీరాములు రెడ్డి,సందు బ్రహ్మయ్య,వీరయ్య, నాగిరెడ్డి రాధాకృష్ణారెడ్డి, నాగిరెడ్డి నారాయణరెడ్డి, ముత్తుముల రామసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి చెన్నారెడ్డిపల్లికి చెందిన కొండావెంకట రెడ్డి, పీరయ్య, హుస్సేన్, దేవరాజు, బాబు, తదితరులు పాల్గొన్నారు....

# ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి

**బద్వేల్ జులై 27 (ప్రజా జ్యోతి న్యూస్)** నాడు ఎన్నికల సందర్భంగా గత వైసిపి ప్రభుత్వం ఆదాని సేవలో మునిగి తేలుతూ స్మార్ట్ మీటర్లు బిగించి రాష్ట్ర ప్రజానీకాన్ని నిలువునా ముంచుతున్నదని, మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్ల విధానాన్ని తొలగిస్తామని ఎవరైనా స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని పగలగొట్టండి అంటూ ఎన్నికల సభలలో ఆర్భాటపు ప్రగల్భాలు పలికిన నారా లోకేష్ గారు మరియు కూటమి నాయకులు ఈనాడు స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగిస్తుంటే ఎక్కడ దాక్కున్నారో సమాధానం చెప్పాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ విషయమై ఆదివారం ఉదయం స్థానిక భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్, నియోజకవర్గ కార్యదర్శి చంద్రమోహన్ రాజులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ కనెక్షన్లకు ఉన్న డిజిటల్ మీటర్లు తొలగించి వాటి స్థానంలో బలవంతంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని, ఈ నూతన మీటర్లు బిగించడం వలన ముందుగానే డబ్బులు చెల్లించి రీఛార్జి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, వ్యాపారాలు, పరిశ్రమలు నడిపేవారు వర్కింగ్ క్యాపిటల్ తో బాటుగా కరెంటుకు కూడా లక్షలాది రూపాయలు ముందుగానే చెల్లించాల్సి వస్తుందని, మొత్తం విద్యుత్తు రంగాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పే కుట్రలో భాగంగానే నూతన స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారని దీనివలన వ్యాపారాలు, పరిశ్రమలు బాగా దెబ్బతింటాయని,చేతి వృత్తుల వారు నష్టపోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వ్యాపార సముదాయాలకు, దుకాణాలకు నూతన స్మార్ట్ మీటర్లు అమర్చే ప్రక్రియ పూర్తి చేశారని, తదుపరి నివాస



గృహములకు, అపార్ట్మెంట్ లకు స్మార్ట్ మీటర్లు బిగించుటకు సన్నాహాలు చేస్తున్నారని, ఇదే జరిగితే భవిష్యత్తులో గృహ యజమానులకు గుదిబండగా మారనున్నదని, ఇప్పటికే విద్యుత్ బిల్లులు తడిచి మోపెడై భారంగా మారాయని, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగించిన కరెంటు బిల్లు కన్నా అదనంగా భారాలు పడుతున్నాయని వీటిని భరించలేని స్థితిలో ప్రజలు ఉండగా ఇప్పుడు నూతన స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు మోపడం అన్యాయమని దీనిని ప్రజలందరూ ఏకతాటిపై వ్యతిరేకించాలని వారు కోరారు. ఎన్నికల సభలలో కూటమి నాయకులు గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో రాష్ట్ర ప్రజలను దోచుకోవాలని చూస్తున్నదని దీనిని ప్రజలందరూ వ్యతిరేకించాలని ఎవరైనా స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి అంటూ ఉపన్యాసాలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మరచి పాత విధానాన్ని కొనసాగించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తూ గత ప్రభుత్వానికి మీకు తేడా ఏంటి, ఆనాడు హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వ పెద్దలు నేడు ఏమయ్యారు ఎందుకు ఈ విషయంపై మాట్లాడడం లేదో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పగలరా అని వారు సూటిగా ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చు గృహ యజమాని ముందుగానే డబ్బు చెల్లించాల్సి వస్తుందని, వినియోగించే డిమాండ్ ను బట్టి విద్యుత్ యూనిట్ రేట్లు పెరుగుతూ ఉంటాయని, కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ప్రజల్ని బలిపెట్టడం భావ్యమా? ఇన్ని ప్రమాదాలు ఉన్న నూతన స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలు అందరూ వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. తక్షణమే కూటమి ప్రభుత్వ పెద్దలు స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని రద్దుచేసి ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో ప్రజా వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య రామరాజు బాబు విజయరావు నారాయణ మరియు నియోజకవర్గ నాయకులు చంద్రపాల్ జైపాల్ పాండు చెన్నయ్య దైవాదీనం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని కులాల వారికి సమాన రాజకీయ ఎదుగుదలకు కట్టుబడి ఉన్నాను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం







**గుంతకల్లు జులై 27 (ప్రజా జ్యోతి):**ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని కులాల వారికి సమాన రాజకీయ ఎదుగుదలకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యం లో గుంతకల్లు మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా సుగాలి లక్ష్మీదేవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా కనక వీటి రాణా ప్రతాప్ మరియు కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకరం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలను గజమాలతో సన్మానించి అత్యంత సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన సభలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఒక ఎస్టీ మహిళకు ఈరోజు మార్కెట్ చైర్మన్ గా, ఒక బీసీ సామాజిక వర్గం నుండి వైస్ చైర్మన్ గా మరియు అన్ని కులాలతో కలియకతో మార్కెట్ యాడ్ కమిటీ డైరెక్టర్లుగా నియమించ డం జరిగిందని,ఈ కూటమి ప్రభుత్వం మూడు పార్టీల కలయిక ఏర్పడింది. నేను గుంతకల్లు ఎమ్మెల్యేగా మూడు మతాల మరియు అన్ని కులాల సమిష్టితో ఎమ్మెల్యేగా గెలిచాను.అందు కే నన్ను ఒక ఎమ్మెల్యేగా కాదు మీలో ఒక అన్నగా, తమ్ముడి గా, మామగా,బావగా మీలో కుటుంబ సభ్యుడిగా నన్ను పలకరించాలని ఎప్పుడు కోరుకుంటు ఉంటాను. గ్రామ స్థాయిలో రైతులందరూ ఒక సంఘంగా ఏర్పడి ఆ సంఘం లో ఏ ఒక్కరికి కష్టాలు వచ్చి నా కలిసి వచ్చి నా వద్ద సమస్య వివరిస్తే ఖచ్చితంగా అ సమస్యను పరిష్కరిస్తాను. ఇప్పుడు అన్ని చెరువులు నదులు,మంచి వర్షాలతో నిండుకుండలా ఉన్నాయి. రైతులకు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం 5000 కేంద్ర ప్రభుత్వం 2000 వేలు ఎన్టీఆర్ రైతు భరోసా గా నేరుగా రైతు అకౌంట్లోకి జమ చేస్తుంది.గుంతకల్లు లో సువిశాలమైన మార్కెట్ యార్డ్ ప్రాంగణముంది.మంచిగా పంటలు పండించే రైతులు ఉన్నారు.ఇది దృష్టిలో పెట్టుకు ని మార్కెట్ యార్డ్ లో కోల్డ్ స్టోరేజ్ లను నిర్మించి రైతుల కష్టం వృధా కాకుండా పంటల ను కాపాడుకుంటాం.రెండు రోజుల క్రితం మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసినప్పుడు రాగులపాడు చెరువుకు నీరు అందించడం గురించి అడగగా సానుకూలంగా స్పందించారు. అలాగే తమ్ముడు గుమ్మనూరు నారాయణస్వామి శుభోద యం కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు పట్టణంలోని 37 వార్డులు పర్యటించినప్పుడు మున్సిపాలిటీ సంబంధంలో డ్రైనేజీ,సిసి రోడ్లు,కరెంటు సమస్యలు మన దృష్టిలోకి వచ్చాయని మొత్తం 64 కోట్ల రూపాయలు గ్రాంటు విడుదల చేయాలని పెద్దాయన చంద్రబాబు నాయుడు దగ్గర చెప్పడం జరిగింది.త్వరలోనే ఆ మొత్తాన్ని మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తా నని తెలిపారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం లోని కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి ,సంక్షేమం రెండు కల్లుగా కూటమి పాలన

**కూటమి తోనే సుపరిపాలన**
**– విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్ననాయుడు**



**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి ,మాజీ సర్పంచ్ కంచరాన సూరన్ననాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని జి సిగడాం మండలం ధవళ పేట గ్రామంలో నాయకులు ,కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని ,చేపట్టిన అభివృద్ధిని వివరించారు. అనంతరం ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంచరాన సూరన్ననాయుడు మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా మూడు ముక్కలు ఆడితే నేడు కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిని అందించే దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ,యూనిట్ కన్వీనర్లు మక్కా నారాయణ రావు ,బూత్ కన్వీనర్లు , కో కన్వీనర్లు ,నాయకులు , కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై పోలీసుల అవగాహన, వాహనాల తనిఖీలు..

**రాయచోటి జులై 27 ( ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై పోలీసులు వాహనచోదకులకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధరింపు ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్ లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని, రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ వాహనాలు తనిఖీలు చేపట్టారు .




## జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక రేపు



**బాపట్ల జులై 27 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి సంబధించి ప్రత్యేక వేదికను రేపు (సోమవారం) ఏర్పాటు చేస్తున్నట్లు బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు ప్రతీ మండల రెవెన్యూ కార్యాలయాలు, అలాగే రేపల్లె మరియు చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో నిర్వహించనున్నారు. ప్రముఖంగా, అర్జీదారులు తమ సమస్యలను మీకోసం ఏపీ గవర్నమెంట్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ సూచించారు. అలాగే, ఇప్పటికే చేసిన అర్జీల స్థితి తెలుసుకోవడానికి లేదా మరిన్ని వివరాల కోసం 1100 నెంబర్‌కి కాల్ చేయవచ్చునని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 28న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం).....

**అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**
**అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, జూలై 27 (ప్రజా జ్యోతి)** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 28న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమానికి రాగలరని తెలిపారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి సేవలు శాశ్వతంగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**ఎన్టీఆర్ కాంశ్య విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే భాను ప్రకాష్**



**చిత్తూరు జిల్లా జూలై 27 (ప్రజా జ్యోతి)** చిత్తూరు జిల్లా, నింద్ర మండలం, ఊరురు పేటలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి కాంశ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎన్టీఆర్ గారి ప్రజాపాలన, సామాజిక న్యాయం, ఇచ్చిన మాట నిలబెట్టుకునే నేతగా ఆయన చేసిన సేవలు శాశ్వతంగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని గుర్తుచేశారు. కళాకారుడిగా, రాజకీయ యోధుడిగా ఆయన పోషించిన పాత్రకు ఈ విగ్రహం నిలువెత్తు సాక్ష్యమని పేర్కొన్నారు.

## సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం

**అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు 5రూపాయలకే రుచికరమైన భోజనం అందించిన దేశంలోనే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ– తెలుగుదేశం పార్టీ మండల2 క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు**



**రాయచోటి జూలై 27 (ప్రజా జ్యోతి)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ( యువగళం రథసారథి) శ్రీ నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాధవరం గ్రామం కస్పాలో రాజంపేట పార్లమెంట్ ఐటిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి కసినేని మహేంద్ర నాయుడు పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఏడాదికాలంగా నెరవేర్చిన హామీలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు . ఈ కార్యక్రమంలో మాధవరం గ్రామ నాయకులు రామ్మోహన్, సురేంద్ర, శివకుమార్, మనోహర్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశానికి ఆదర్శ మూర్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్.

**గుంతకల్లు జూలై 27 (ప్రజా జ్యోతి):** ఆదివారం భారత మాజీ 11వ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతి సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని 60 అడుగుల రోడ్డు వద్ద ఉన్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి అబ్దుల్ కలాం సేవాసమితి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేసి దాదాపుగా 8 సంవత్సరాలు అవుతుందని అబ్దుల్ కలాం జయంతిలు, వర్ధంతిలు అనునిత్యం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రం లోని రామేశ్వరంలో అతి సామాన్య కుటుంబంలో జన్మించి భారతదేశానికి శాస్త్రవేత్తగా, 11వ మాజీ రాష్ట్రపతిగా,అను నిక్షేపిత అనుబాంబులను తయారు చేసినటువంటి ఘనత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కి దక్కుతుంది.మొన్న జరిగినటువంటి భారత్, పాకిస్తాన్ యుద్ధంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చేసినటు వంటి అనుబాంబులు,మిషన్లు ఎంతగానో ఉపయోగపడిన విషయం మనందరికీ తెలిసిన దే.అనేక సేవలు భారతదేశానికి చేసినటువంటి గొప్ప మహనీయుడు,భారతరత్న, మిషన్ మెన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇలాంటి గొప్ప మహనీయుడు భారతదేశానికి చేసినటువంటి త్యాగాలను, సేవలను భారతదేశ ప్రజలు, విద్యార్థులు,యువకులు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.డ్రీమ్ బిగ్ అని చాటడమే కాకుండా..వాటిని నెరవేర్చుకొనే దారిని చూపిన బాటసారి..మకుటం లేని మహారాజు.. కల్మషం లేని విశ్వగురు..మచ్చలేని మహనీయుడు అందరి గుండెల్లో గూడు కట్టుకున్న మహనీయుడు అబ్దుల్ కలాం అని తెలిపారు.ఇలాంటి వారు అరుదుగా ఉంటారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహనీ యుల జయంతిలో వర్ధింతిలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా గుంతకల్లు మున్సిపల్ ఉన్నత అధికారులు,ప్రజా ప్రతినిధులు గుర్తించి 60 అడుగుల రోడ్డు వద్ద ఉన్న 11వ వార్డు ను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నగర్ గా ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేవా సమితి నాయకులు లక్ష్మణ స్వామి, గుమ్మనూరు రాజేష్,జాకీర్ హుస్సేన్,దాసరి వికాస్, జిలాన్,అఖిల్,కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన డాక్టర్ పాలగిరి శ్రీనివాస కుమార్ రాజు



**రాయచోటి జూలై 27 (ప్రజా జ్యోతి)** మోడీ నాయకత్వంలో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సారథ్యం కార్యక్రమంలో భాగంగా ఆదివారం కడప జిల్లాకు వచ్చిన ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్ ను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాయచోటి పర్యటనకు రావాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడి పనిచేసే వారికి పార్టీ ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుండి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నాయకులకు సూచించారు.పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న సీనియర్ నాయకులు భవిష్యత్తులో మరింత కష్టపడి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస కుమార్ రాజుతో పాటు పలువురు బిజెపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్పీ మేకా చక్రధర రావు పార్థివ దేహానికి నివాళులర్పించిన







**పాలకొల్లు: ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.జూలై 27.** పాలకొల్లుకు చెందిన ఇంటెలిజెన్స్ డిఎస్పి మేకా చక్రధరరావు విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నుండి హైదరాబాద్ పోలీస్ అధికారులతో కలిసి వెళుతుండగా శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి విదితమే. డీఎస్పీ మేకా చక్రధర్ రావు పార్థివ దేహాన్ని ఆదివారం ఉదయం ఆయన స్వస్థలమైన పాలకొల్లు అచ్చుగట్లపాలెం కు తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి లు పాలకొల్లు వచ్చి మేకా చక్రధర్ రావు పార్థివ దేహం పై పుష్ప గుచ్ఛాలను ఉంచి నివాళులర్పించి సంతాపాన్ని తెలిపారు. చక్రదరరావు సతీమణి ని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోలీసు అధికారులు చక్రదరరావు పార్థివ దేహానికి గౌరవ వందనం సమర్పించారు. ప్రభుత్వపరంగా మేకా చక్రధర రావు కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏపీ పోలీస్ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో డీఎస్పీ గా పనిచేస్తున్న చక్రధరరావు స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కాగా ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చక్రదరరావు 1996లో ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా పోలీస్ డిపార్ట్మెంట్ లోకి డైరెక్ట్ రిక్రూట్మెంట్లో అపాయింట్ అయ్యారు. తొలుత హైదరాబాద్. లో ఆర్.ఎస్.ఐ. గా జాయిన్ అయ్యారు. మేకా చక్రధర రావు తండ్రి కుమారస్వామి, తల్లి సూర్య కళావతి వారిది మధ్య తరగతి కుటుంబం కాగా వారికి ఉన్న అయిదుగురు కుమారులలో చక్రదరరావు ఒకరు. చక్రధరరావుకు సంవత్సరం క్రితం డీఎస్పీగా ప్రమోషన్ వచ్చినప్పుడు వీరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఎంతో సంతోషపడ్డారు. ఇప్పుడు ప్రమాదంలో చక్రదరరావు మృతి చెందటంతో ఆయన కుటుంబంలో విషాదం నెలకొంది. చక్రదరరావు కుటుంబానికి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ తదితర ప్రముఖులు సంతాపం తెలిపారు.

## లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**రాయచోటి జూలై 27 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట ,రైల్వే కోడూరు,పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లె, ఎర్రవారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ, పెద్దమండెం లతో పాటు కదిరి,ఎన్.పీ.కుంట,చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి,ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ అబద్ధాల పుట్ట వైసీపీ నాయకుల మాటలు నీటి మీద బుడగలు

ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ప్రజల ఆశీస్సులు ప్రజల దీవెనలు అందుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు మంత్రి లోకేష్ బాబు గారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు

గాజుల ఖాదర్ బాషా


తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు

**రాయచోటి జూలై 27 (ప్రజా జ్యోతి)** గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్రెడ్డి గారి సూచన మేరకుదూదేకుల పల్లె నందు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ పునాదుల నుండి పుట్టిన అబద్ధాల పార్టీ అని గాజుల ఖాదర్బాషా చెప్పారు గత వైసిపి నాయకులు నీచ రాజకీయాలు చేస్తూ అవసన స్థితిలో ఉన్న పార్టీని నిత్యం ఏదో డ్రామా నడిపిస్తూ వెళ్తున్నారని చెప్పారు వైసిపి నాయకులు చాలా దిగజారి మాట్లాడటం సమంజసం కాదని తెలిపారు వ్యవస్థను దుర్వినియోగం చేసిన నీచ చరిత్ర వైసిపి పార్టీ దేఅని చెప్పారు వైసిపి హయాంలో ప్రజలు అనుభవించిన నరకం ప్రజల పడిన ఇబ్బందులు కష్టాలు నష్టాలు మళ్లీ అనుభవించాలని ఎవరు లేరని తీవ్రంగా దుయ్యబట్టారు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ప్రజలందరూ హాయిగా ఉన్నారని సుఖంగా ఉన్నామని ప్రతి ఇంట్లో చెబుతున్నారని తెలిపారు వైసీపీ ప్రభుత్వంలో మద్యం ఏరులై పారిందని ఎక్కడ చూసినా అక్కడ బెల్ట్ షాపులు మద్యం ప్రియుల జీవితాలతో ఆడుకున్నారని నకిలీ మద్యం తాగి ఎంతోమంది మద్యం ప్రియుల భార్యలు వారి తాళిబొట్లు తెంపేసుకున్నారని ఈరోజు సీట్ విచారణలో మద్యం స్కామ్ లో ఇప్పటికే ఆరు మంది జైలుకు వెళ్లారని తప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని దీనిలో ఎవరి పాత్ర లేదని తప్పు చేసిన వారు తప్పకుండా శిక్షింపబడుతారని తెలిపారు ఈరోజు నకిలీ బ్రాండ్లు అమ్మకాలు ఎక్కడా లేవని తెలిపారు గతంలో వైసిపి నాయకులు ప్రభుత్వానికి డిజిటల్ బిల్లులు చెల్లించకుండా కోట్లాది రూపాయలు నొక్కేసారని తెలిపారు మద్యం లో రంగులు వాడి నందు వల్ల ఎంతోమంది మద్యం ప్రియులు ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు నిరంతరం రాష్ట్ర ప్రజల భవిష్యత్తు సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడు గారు మరి యు లోకేష్ బాబు గారు పెద్ద ఎత్తున కష్టపడుతున్నారని చెప్పారు.



## బాపట్లలో డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నివాళులు



**బాపట్ల జులై 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతిని)** భారతరత్న, మాజీ రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని త్రవ్వకాలువ వద్దవున్నా విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, కలాం సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలలు కనండి, వాటి కోసం కృషి చేయండి అంటూ భారత యువతకు దిశానిర్దేశం చేసిన మహాపురుషుడు కలాం. ఆయన దేశ రక్షణ రంగ అభివృద్ధికి, శాస్త్ర సాంకేతిక పురోగతికి చేసిన కృషి అమోఘం. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరుగాంచిన ఈ మేధావి సేవలు భారత జాతికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, నాయకులు విన్నకోట సురేష్, పటాన్ రాజేష్, బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమం,

ఒంటిమిట్ట మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ రాజు



**రాజంపేట జూలై 27 (ప్రజా జ్యోతి)** ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామపంచాయతీలో ముఖం డ్రాస్యం మరియు కొండ మాచుపల్లి నందు తెలుగు తమ్ముళ్లతో కలిసి ఇంటింటికి సుఖరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసిన మంచి పనులను ప్రజల ముందు ఉంచుతూ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఏమైనా ఉంటే వారిని అడిగి తెలుసుకొని ప్రజలు మా గ్రామంలో నీటి సమస్య తో ఇబ్బందులు పడుతున్నామని రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జి చమర్తికి వారు తెలియజేయడంతో ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను సానుకూలంగా పరిష్కరించి వెంటనే నీటి సమస్య తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాసరాజు, రోశయ్య, రమణ, ఫిష్ రమణ, వెంకట కృష్ణారెడ్డి, బాలకృష్ణ, మోదుగుల నరసింహులు, నామాల వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, శ్రీహరి, మాధవరం శీను, రామ్మూర్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## "బహుజన్ సమాజన్ పార్టీ"లోకి పలు కుటుంబాలు చేరిక



**రాజంపేట జూలై 27 (ప్రజా జ్యోతి)** బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బందెల గౌతమ్ కుమార్ గారి ఆదేశాల ప్రకారం.అన్నమయ్య జిల్లాలో జరుగుతున్నటువంటి నియోజకవర్గ సమీక్ష సమావేశాల రెండవ రోజులో భాగంగా.. జిల్లా ఇన్చార్జులు మిద్దేపల్లి బాలాజీ, వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు అబ్బవరం యుగంధర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి నియోజకవర్గ సమీక్ష సమావేశంలో జిల్లా కార్యదర్శి పెదవీటి నరసింహులు ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో ప్రజలు కండువాలు వేసుకొని బహుజన్ సమాజ్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా బిఎస్పి జిల్లా నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలంగా బలపడాలని, ఇంకా ఎక్కువ కుటుంబాలు పార్టీలో చేరాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని కోరినారు...

# ఆర్యవైశ్యులు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటారు

**రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ**
**పిఠాపురంలో ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీ ప్రమాణ స్వీకారం**



**కాకినాడ జులై 27 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పిఠాపురం, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల ఆర్యవైశ్య సంఘాల నూతన కార్యవర్గాలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని వర్గాల ప్రజలతో కలిసి ఉండే సేవా మార్గాన్ని అనుసరిస్తూ, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాల్లో ముందుంటారు. వారికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలుస్తాను అని పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు అడ్మిన్. వెలగా వెంకట నాగేష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రమాణ స్వీకారంలో మూడు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, ఇతర కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. వారిని వాసవి మాత కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఆర్యవైశ్య మహాసభ నేతలు గ్రంధి నారాయణరావు బాబ్జి, కొత్త కొండబాబు, పేరూరు గాంధీ, పెనుగొండ కామరాజు, భక్తుల సత్తిబాబు, వాకచర్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, నార్ల రత్నాజీ, ఇమ్మడిశెట్టి నాగేంద్ర కుమార్, మట్టే శ్రీనివాస్, గ్రంధి రాజేష్, దంగేటి సత్యనారాయణమూర్తి, మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

బాపట్లలో ఘనంగా కార్యక్రమ నిర్వహణ




**బాపట్ల జులై 27 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆదివారం నాడు బాపట్లలోని ఎన్జీవో హెూం నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బాపట్లలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ బిల్డర్స్, వెంచర్ సభ్యులు, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు హాజరై కొత్త కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తోట కృష్ణమూర్తి అధ్యక్షుడిగా, నర్రా శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్‌గా, మొవ్వ రమేష్ బాబు సెక్రటరీగా, ఎస్‌కే సుభాని జాయింట్ సెక్రటరీగా, ఒంగోలు రత్తయ్య ట్రెజరర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా తిమ్మడి శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమం అనంతరం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు తమ సేవల ద్వారా అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# యూరియాకు ప్రత్యామ్నాయం నత్రజని

**యూరియాకు ప్రత్యామ్నాయం నత్రజని**
**తగ్గుతున్న యూరియా నిల్వలకు చెక్**
**వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు**



**రామగిరి(మంథని):** వానాకాలం సాగు ప్రారంభమైంది. రైతులు పంటలు వేయడం, ఎరువులు సమకూర్చుకోవడంలో నిమగ్నమయ్యారు. అయితే, తక్కువ ధరకు లభించే యూరియాను పంట పొలాల్లో కుమ్మరిస్తున్నారు. మరికొందరు రాబోయే అవసరాలకు కూడా ఇప్పుడే అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వచేస్తున్నారు. దీంతో మార్కెట్‌లో డిమాండ్ పెరిగి నిల్వలు తగ్గి కొరత సమస్య ఏర్పడుతోంది. అయితే, వాస్తవ అవసరాల మేరకు ఎరువులు వాడితే సత్ఫలితాలు వస్తాయని కృషి రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి చెబుతున్నారు.

**మోతాదుకు మించి యూరియా వద్దు**

యూరియాలోని నత్రజని మిగతా పోషకాల కంటే పంటకు అధికంగా అవసరం. యూరియా పొలంలో వేసిన వెంటనే నీటిలో కరిగి భూమి లోపలి పొరలు, భూగర్భ జలాల్లోకి చేరి వృథా అవుతోంది. మరికొంత ఆవిరైపోతుంది. దీంతో 30 %-% 35 శాతమే మొక్కకు అందుతుంది. అవసరానికి మించి యూరియా వాడితే మొక్కలు పెలుసుబారి, పురుగులు ఆశించి వ్యాధులు వస్తాయి. పంటలకు యూరియాతోపాటు భాస్వరం, పొటాష్, సూక్ష్మపోషకాలు అవసరం. వీటి ధర కాస్త ఎక్కువగానే ఉంటుంది. అందుకే రైతులు వీటి వినియోగానికి ఆసక్తి చూపడం లేదు. ఏ ఎరువైనా ఒకటే అనే మూసలో యూరియా కుమ్మరిస్తున్నారు.

**ఇవి ప్రత్యామ్నాయం**

పంటపై పిచికారీ చేసే ఎరువులు ప్రస్తుతం మార్కెట్‌లోకి వచ్చాయి. నానో యూరియా, నానో డీఏపీ నీటిలో కలిపి పిచికారీ చేసే 19:19:19, 20:20:20, రకం కాంప్లెక్స్ ఎరువులు, అధిక సాంద్ర కలిగిన 13%-0-%45 (ఏఈ), ద్రవరూప నత్రజని వంటివి ఇందులో ఉన్నాయి. దుక్కిలో సిఫారసు మేరకు కాంప్లెక్స్ వేసుకొని, పైరుపై పిచికారీ చేసే ఎరువును స్ప్రే చేసుకుంటే తక్కుఖర్చు, తక్కువ ఎరువుల నష్టంతో మంచి ఫలితాలువ స్తాయి. ఉదా : వరిలో పిలకలు పెట్టే దశలో నానో యూరియా, నానో డీఏపీ, ఫార్ములా%-%4 కలిపి స్ప్రే చేసుకోవచ్చు. చిరుపొట్ట దశలో నానో యూరియా, 13%-0-%45 కలిపి స్ప్రే చేస్తే ఖర్చు తక్కువ వస్తుంది. చీడపీడల సమస్య తగ్గుతుంది.

# సీఎం రమేశ్ లాంటి బ్రోకర్ల మాటలు పట్టించుకోవద్దు..

# బీజేపీతో పొత్తు ఉండదు




బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ప్రాణం పోయినా సరే బీజేపీతో పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల సమయంలోనే బీజేపీతో పొత్తు అని వార్తలు వచ్చాయని.. అప్పుడే ప్రాణం పోయినా సరే బీజేపీతో పొత్తు ఉండదని కేసీఆర్ చెప్పారని తెలిపారు. ఈరోజుకు కూడా అదే మాట మీద ఉన్నామని పేర్కొన్నారు. సీఎం రమేశ్ లాంటి బ్రోకర్లు చెప్పే మాటలు పట్టించుకోవద్దని సూచించారు. బీజేపీ తెలంగాణకు పనికివచ్చే పార్టీ కాదని.. బీఆర్ఎస్ భావజాలం వేరు.. బీజేపీ భావజాలం వేరు అని కేసీఆర్ చెప్పారని జగదీశ్ రెడ్డి తెలిపారు. చిన్న, పెద్ద బ్రోకర్లు మాట్లాడితే అది పట్టించుకోవద్దని.. చంద్రబాబు నాయుడు అలాంటి వారికే పదవులు ఇచ్చారని అన్నారు. సీఎం రమేశ్ ఇంటికి నేను కూడా మిత్రునిగా వెళ్ళాను. ఆయన ఇంటికి కేటీఆర్ లేదా నేను వెళ్తే తప్పు ఏంటి అని ప్రశ్నించారు. సీఎం రమేశ్ ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి ఇంట్లోనే ఉంటున్నాడని జగదీశ్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని 23వ బంగ్లాలో ఉన్న రేవంత్ రెడ్డి ఇంట్లోనే సీఎం రమేశ్ ఇంట్లోనే ఉంటున్నాడు.. ఆ సీసీ టీవీ ఫుటేజి తీద్దామా అని నిలదీశారు. సీసీ టీవీ ఫుటేజ్‌లు తీయాలంటే సీఎం రమేశ్ తన జీవితకాలంలో ఎక్కువగా చంద్రబాబు నాయుడు, సీఎం రేవంత్ రెడ్డి ఇంట్లో ఉంటారన్నారు. తమను భయపెడితేనే బీజేపీలోకి వెళ్లామని సీఎం రమేశ్ తనతో చెప్పారని జగదీశ్ రెడ్డి తెలిపారు. తాను బీజేపీలోకి వెళ్లినా కూడా ఎప్పటికీ చంద్రబాబు మనుషులమే అని ఆయన చెప్పారని అన్నారు. కవిత జైలుకు వెళ్తే బెయిల్ ఇచ్చేది కోర్టు.. ఆమె విషయంలో పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని కేటీఆర్ ఎట్లా అంటారని ప్రశ్నించారు. కేటీఆర్ భాష విషయంలో ఒక్క అక్షరం తప్పు లేదని.. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో బీజేపీ ఎంపీ మధ్యవర్తిత్వం వహించారని కేటీఆర్ ముందే చెప్పారన్నారు. పథకం ప్రకారం బీజేపీ, చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్ అని జగదీశ్ రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ప్రభుత్వాన్ని నడపటంలో కేసీఆర్ కీలకం అవుతారని తెలిపారు. తాత్కాలికంగా మీరు నాలుగు రోజులు సంతోషపడవచ్చని అన్నారు. బీజేపీ వచ్చి బీఆర్ఎస్ పార్టీలో విలీనం అవుతామన్నా కేసీఆర్ ఒప్పుకోరని స్పష్టం చేశారు. కులం ప్రస్తావన తెలంగాణ రాజకీయాల్లో ఉందా. ఏపీలో కులం గురించే మాట్లాడతారని తెలిపారు. కులగజ్జి శిష్యుడు రేవంత్ రెడ్డికి అంటుకుందని అన్నారు. రుత్విక్ కంపెనీ నాది కాదు అన్న సీఎం రమేశ్.. ఆ మాటలకు కట్టుబడి ఉంటారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఆఫీసు నుంచి వచ్చిన స్క్రిప్టునే సీఎం రమేశ్ చదివారని విమర్శిం చారు. బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తే ఇంకా బీఆర్ఎస్ ఎక్కడ కలుస్తుందని ప్రశ్నించారు. సీఎం రమేశ్ ఎప్పుడూ బీజేపీ ఆఫీస్‌కు వెళ్లలేదని.. మమ్మల్ని చేయి విరిసి బీజేపీలో చేర్చుకున్నారని అన్నారు. ఆయనకు బీజేపీలో అంత సీన్ లేదు. ఆయనను ఎక్కడ ఉంచాలో బీజేపీ వాళ్ళు అక్కడే ఉంచుతారని తెలిపారు.

## డా. అబ్దుల్ కలాం గారి సేవలు చిరస్మరణీయం

## కోన రఘుపతి

బాపట్లలో విగ్రహానికి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్



**బాపట్ల జులై 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భారతరత్న, మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతిని పురస్కరించుకొని, బాపట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వారి విగ్రహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో ముందుకు నడిపించిన మేధావి అబ్దుల్ కలాం అని తెలిపారు . నిరాడంబరమైన జీవితం, విశిష్ట దేశభక్తి, యువతలో జ్వాలలు రగిలించే వ్యక్తిత్వం కలిగిన నాయకుడు. ఆయన కలలు, సందేశాలు ఈ తరానికి స్ఫూర్తి, తదుపరి తరాలకు మార్గదర్శకం అని ప్రశంసించారు. దేశ రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో కలాం పాత్ర అపూర్వమని కొనియాడారు. అలాగే యువత కలాం ఆశయాలను నిలబెట్టేందుకు విద్య, విజ్ఞానం, సాంకేతికత వైపు అడుగులు వేయాలని రఘుపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు చల్లారామయ్య పలువురు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోలీసులంటే కఠినాత్ములుగా భావించే నేటి సమాజంలో మానవత్వం చాటి చెబుతున్న రాయచోటి పోలీసులు



**రాయచోటి జూలై 27 (ప్రజా జ్యోతి)** రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్లో లో పనిచేస్తున్నటువంటి .శ్రీనివాసులు, 1044 లక్కిరెడ్డి పల్లి, గొల్లపల్లికి చెందిన, పాపులమ్మ వయస్సు 52, రాయచోటి కృష్ణ హాస్పిటల్లో అనారోగ్యంతో అడ్మిట్ అయి ఉన్నారు, అనారోగ్యం కారణంగా పాజిటివ్ రక్తం అత్యవసరంఅవడంతో అర్బన్ పోలీసు వారిని సంప్రదించగా వాలంటరీగా రక్తం ఇవ్వడానికి శ్రీనివాస్ గారు ముందుకు రావడం అభినందనీయం, పోలీసులు అంటే కఠినాత్ములే కాదు ధన, మన, ప్రాణాలు, కాపాడడంలో ముందుంటారని పలు సమాజ సంఘాలు ఆనందం వ్యక్తం చేశాయి

## శ్రీనిధి పుట్టినరోజు వేడుకకు పితాని వెంకట్




**ప్రజా జ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ పోడూరు, జులై – 27 :** పోడూరు మండలం పోడూరుకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మండవల్లి దుర్గారావు మనవరాలు శ్రీనిధి తొలి పుట్టినరోజు వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్, గ్రామ టిడిపి నాయకులతో కలిసి వేడుకకు హాజరయ్యారు. జన్మదిన వేడుకను జరుపుకుంటున్న శ్రీనిధిని దీవించారు. శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత అహసంగా, ఘనంగా నిర్వహించిన తాతయ్య, నాయనమ్మ మండవల్లి దుర్గారావు వెంకటలక్ష్మి దంపతులను, తల్లిదండ్రులైన మండవల్లి సాయి గుప్తా పార్వతీ దంపతులను తాతయ్యలు చిన్నాన్న,బంధుమిత్రులందరి, శ్రేయోభిలాషులు గ్రామస్తులు చేయడంతో వేడుక అత్యంత వైభవంగా జరిగింది. పితాని వెంకట్ వెంట నాయకులు రుద్రరాజు రవిరాజు, రుద్రరాజు రమేష్ రాజు , కుసుమే శ్రీకాంత్, చిలుకూరి ప్రసాద్, ఉప సర్పంచ్ జయరామకృష్ణ, బొక్కా సూర్యనారాయణ, రామలింగరాజు భాను ప్రసాద్,పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనిధి పుట్టిన రోజు వేడుక

విసూత్నంగా గ్రామంలో భారీ ప్రదర్శన

**జన్మదిన వేడుకకు అధిక సంఖ్యలో తరలివచ్చిన టిడిపి పార్టీ నేతలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు**



**ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ న్యూస్ పోడూరు జూలై – 27 :** మండల కేంద్రమైన పోడూరులో మండవల్లి శ్రీనిధి మొదటి సంవత్సర పుట్టినరోజు వేడుక తాతయ్య మండవల్లి దుర్గారావు అత్యంత ఘనంగా నిర్వహించారు. పార్వతి దంపతుల ఏకైక కుమార్తె అయిన శ్రీనిధి వేడుక టిడిపి పార్టీ నేతలు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, గ్రామస్తుల అత్యంత వైభవపేతంగా జరిగింది. చిన్నారి శ్రీనిధిని అక్షింతలు వేసి హృదయపూర్వకంగా ఆశీస్సులు అందిస్తూ దీవించారు. గ్రామంలో భారీ ప్రదర్శనగా, మేళ తాళాలు, బుట్ట బొమ్మలు, పా కార్డులతో గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.



# కింగ్‌డమ్‌పై రష్మిక ట్వీట్.. ముద్దు పేరుతో విజయ్ దేవరకొండ రిప్లై!

గతేడాది పుష్ప-2తో బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్న ముద్దుగుమ్మ రష్మిక మందన్నా. ఈ ఏడాది కూడా ఛావా మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టేసింది. వరుస సినిమాలతో రష్మిక దూసుకెళ్తోంది. ఇటీవలే కుబేరా మూవీతో మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. త్వరలోనే ఆమె నటించిన ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది. ఆ తర్వాత లేడీ ఓరియంటెడ్ మూవీలో కనిపించనుంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే శ్రీవల్లికి టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌పై చాలాసార్లు వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా విజయ్‌తో జంటగా నటించిన డియర్ కామ్రేడ్ మూవీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో మరోసారి ఈ జంట డేటింగ్ గురించి చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రష్మిక.. విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ చిత్రాన్ని ఉద్దేశించి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కింగ్‌డమ్ ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ పోస్ట్ చేయగా.. ఆ ట్వీట్‌కు రిప్లై ఇచ్చింది. ఈ నెల 31వ తేదీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా.. ఆ రోజు విజయ్ దేవరకొండ ఫైర్ చూడాలని ఉందంటూ పోస్ట్ చేసింది. గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్, విజయ్ దేవరకొండతో పాటు ముగ్గురు జీనియస్‌లు కలిసి సృష్టించిన చిత్రం కోసం ఎంతో ఆసక్తిగదా ఎదురు చూస్తున్నా అంటూ పోస్ట్ చేసింది. ఇది చూసిన విజయ్ దేవరకొండ సైతం రష్మికకు రిప్లై ఇచ్చాడు. రస్సీలు అంటూ లవ్ సింబల్‌తో పాటు ఎంజాయ్ ది కింగ్‌డమ్ అని ట్వీట్ చేశాడు. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# సోషల్ మీడియాలో పనిలేనోళ్ళు ఎక్కువయ్యారు



సోషల్ మీడియాలో తరచుగా సెలబ్రిటీలపై ట్రోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ట్రోలింగ్‌లు, ప్రతికూల వ్యాఖ్యలపై నటీనటులు అప్పుడప్పుడు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తునే ఉన్నారు. తాజాగా ఈ విషయంలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో వచ్చే అనవసర విమర్శలపై రకుల్ తనదైన శైలిలో ఘాటుగా స్పందించింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియా ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. దురదృష్టవశాత్తూ, మన దేశంలో చాలా మందికి ఎలాంటి పనిలేదు. వారందరికీ ఉచిత డేటా ప్లాన్‌లు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల, ఇతరుల జీవితాల గురించి కామెంట్స్ చేయడం తప్ప వారికి ఇంకేమీ పనిలేకుండా పోయింది" అని అన్నారు. కాగా రకుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరోవైపు రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సెలబ్రిటీలు ఎదుర్కొంటున్న వేధింపులు, ట్రోలింగ్‌కు అద్దం పడుతున్నాయి. ఉచిత డేటా ప్లాన్‌ల లభ్యత, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం వల్ల ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు సులభంగా చేరువయ్యారని, అయితే దీనిని దుర్వినియోగం చేసే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని ఆమె పరోక్షంగా అభిప్రాయపడ్డారు.



## ఏంటి సడెన్‌గా పెద్ది షూటింగ్‌కి బ్రేక్ ఇచ్చారు.. కారణాలు ఏంటంటే!

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో నిరాశ చెందిన అభిమానులు ఇప్పుడు ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'రంగస్థలం' తరహాలో మాస్, రా లుక్‌లో చెర్రీ కనిపించడంతో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌తో సినిమాపై క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రామ్‌చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్‌చరణ్‌కు జోడిగా నటిస్తోంది. ఇది రామ్ చరణ్‌తో చేస్తున్న తొలి తెలుగు సినిమా కావడంతో , ఈ కాంబోపై మంచి హైప్ ఏర్పడింది. తెరవెనుక బుచ్చిబాబు జెట్ స్పీడ్‌తో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించి 50 శాతం పైగా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులో వేసిన భారీ సెట్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో చరణ్, జాన్వీ ఇద్దరూ పాల్గొంటున్నారు. షూటింగ్ బ్రేక్ సమయంలో, బుచ్చిబాబు%-%జాన్వీ కలిసి హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'హరిహర వీరమల్లు' సినిమా వీక్షించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే అనూహ్యంగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. యాక్షన్ ఎపిసోడ్ పూర్తిగా ఔట్‌డోర్‌లో చేస్తుండడంతో వాతావరణం సహకరించకపోవడం వలన బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వర్షాలు తగ్గిన వెంటనే మళ్లీ షూటింగ్‌ను పునఃప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ సినిమా ఉత్తరాంధ్ర విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇందులో వచ్చే ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్, భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడనంత విజువల్ ట్రీట్‌గా ఉంటుందని తెలుస్తోంది. 'రంగస్థలం' కంటే ఇది చాలా గొప్పగా ఉంటుందని రామ్‌చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. తర్వాత సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నాడు. ఈ కాంబోలో వచ్చిన 'రంగస్థలం' ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఇకపోతే, చరణ్ ప్రస్తుతం మరో రెండు మూడు ప్రాజెక్టుల కోసం కథలు వింటున్నట్లు సమాచారం. మొత్తానికి 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు అయితే ఉన్నాయి.

# 'కింగ్‌డమ్' సినిమాతో మీ మనసులో స్థానం సంపాదించుకుంటా



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న కింగ్ డమ్ సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా జులై 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో స్పీడ్ పెంచారు మేకర్స్ .ఇందులో భాగంగా శనివారం (జులై 26) తిరుపతి వేదికగా కింగ్ డమ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. హీరో విజయ్ దేవరకొండ హీరోయిన్ భాగ్యశ్రీతో పాటు చిత్ర బృందమంతా ఈ వేడుకలో సందడి చేసింది. ఈ సందర్భంగా ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ, "నేను చేసింది ఒక్క సినిమానే అయినా.. మీరు నా మీద చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు. దర్శకుడు గౌతమ్ గారు 'కింగ్‌డమ్' సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. విజయ్ దేవరకొండ గారికి తన వర్క్ పట్ల ఎంతో డెడికేషన్ ఉంటుంది. ఈ సినిమా కోసం విజయ్ పడిన కష్టాన్ని త్వరలో ప్రేక్షకులు స్క్రీన్ పై చూడబోతున్నారు. అనిరుధ్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. నాగవంశీ గారు ఒకే సమయంలో ఎన్నో సినిమాలు నిర్మిస్తున్నా.. ప్రతి సినిమాపై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. జూలై 31న విడుదలవుతున్న 'కింగ్‌డమ్' మీ అందరికీ నచ్చుతుందని, మీ హృదయం లోపల నేను స్థానాన్ని సంపాదిస్తానని ఆశిస్తున్నాను." అన్నారు. కాగా ప్రమోషన్లలో భాగంగా కింగ్ డమ్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం (జూలై 28న) సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ యూసఫ్ గూడలోని పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించనున్నారు. . సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ ఈ సినిమాను సమర్పిస్తోంది. ఈ సినిమాలో మరో కీలక పాత్రలో సత్యదేవ్ నటించాడు. అనిరుధ్ అందించిన స్వరాలు ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచాయి.




# 'మహావతార్ నరసింహ' థియేటర్స్ హౌస్‌ఫుల్?

మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రం ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైంది. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా 'మహావతార్' సినిమాటిక్ యూనివర్స్ (ఎమ్.సి.యు) పేరుతో తొలి చిత్రంగా జులై 25న విడులైంది. క్లీమ్ ప్రొడక్షన్స్, ప్రఖ్యాత హెూంబలే ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాలను పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన తొలి చిత్రం 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద మెప్పిస్తుంది. చాలాచోట్ల థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. అయతే, హరిహర వీరమల్లు వల్ల పెద్దగా ఈ చిత్రానికి థియేటర్స్ దొరకలేదు. కానీ, మొదటిరోజునే మంచి టాక్ రావడంతో మెల్లిగా బాక్సాఫీస్ వద్ద జోరందుకుంటుంది. యానిమేటెడ్ రూపంలో తెరకెక్కిన భారతీయ చిత్రాలకు ఇంత పెద్ద మొత్తంలో కలెక్షన్స్ రావడం ఇదే మొదటిసారని సినిమా క్రిటిక్స్ చెబుతున్నారు. 'మహావతార్ నరసింహ' విడుదలైన మొదటిరోజు రూ. 1.75 కోట్ల నెట్ రాబట్టింది. రెండోరోజు రూ. 5.20 కోట్లు రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. రెండురోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 7 కోట్ల నెట్ కలెక్షన్స్‌తో రికార్డ్ క్రియేట్ చేసింది. ఇదే కలెక్షన్స్ గ్రాస్ పరంగా చూస్తే రూ. 10 కోట్ల వరకు రాబట్టినట్లు తెలుస్తోంది. అయితే, నేడు ఆదివారం కావడంతో బుక్‌మైషోలో ఏకంగా 3 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోయాయి. సినిమాకు మంచి టాక్ రావడంతో రోజురోజుకు టికెట్లు తెగడం పెరుగుతుందని చెప్పవచ్చు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో దాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ఫలితం ఎలా ఉంటుంది అన్న దానికి తాజా నిదర్శనం 'మహావతార్ నరసింహ'. నరసింహ స్వామి, భక్త ప్రహ్లాదుడు ఇతివృత్తాలతో ఇంతకుముందు చాలా చిత్రాలు వచ్చాయి. ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి కూడా. అదే ఇతిహాసంతో యానిమేషన్ అనే సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే నమ్ముకొని ఈ చిత్రాన్ని రూపొందించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com